## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:319 | ఆదివారం జూన్ 21, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00




## ఒడిషాలో 47వేల కోట్లతో అభివృద్ధి పనులు


- రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా మోడీ ప్రకటన
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కలసి ప్రారంభించిన ప్రధాని
- ముర్ము స్వగ్రామం పహాడ్‌పూర్‌ను సందర్శించిన మోడీ
- అభివృద్ధి చేసి సోలార్ విలేజ్‌గా మారుస్తామని ప్రకటన

ఒడిషా రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఒడిశాలోని మయూర్‌భంజ్‌లో జరిగిన 'వికాస్ రా ధారా, ఒడిశా సారా' బహిరంగ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒడిశా సర్వతోముఖాభివృద్ధి కోసం దాదాపు రూ.47,000 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జన్మదినం రోజే ఈ కార్యక్రమం జరగడం విశేషం. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జన్మదినం సందర్భంగా ఆమె స్వగ్రామమైన పహాడ్‌పూర్‌ను ప్రధాని మోదీ సందర్శించారు. ఈ గ్రామాన్ని వేగంగా అభివృద్ధి చేసి 'సోలార్ విలేజ్'గా మారుస్తామని ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలోని ప్రతి ఇంటికీ సౌరశక్తి అందుతుంది. ఒడిశాలోని ప్రసిద్ధ కోణార్క్ సూర్య దేవాలయానికి ఉన్న గుర్తింపు తరహాలోనే, పహాడ్‌పూర్ గ్రామం కూడా ప్రపంచపటంలో పునరుత్పాదక ఇంధన కేంద్రంగా సరికొత్త గుర్తింపును పొందుతుందని ప్రధాని పేర్కొన్నారు. ఒడిశాలోని సహజ వనరులను ఆర్థిక అవకాశాలుగా మార్చడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ప్రధాని తెలిపారు. రాష్ట్రంలో భారీగా పారిశ్రామిక వృద్ధి జరుగుతోందని, అంతర్జాతీయ, దేశీయ పెట్టుబడిదారులను ఆకర్షించడంలో 'ఉత్కర్ష్ ఒడిశా' ప్రచారం కీలక పాత్ర పోషిస్తోందని ఆయన కొనియాడారు. పేజి 2లో ▶

## విలువలను కాపాడాలి...

# భావితరాలకు అందించాలి

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



- ఉండవల్లి గుహల వద్ద వైభవంగా యోగాంధ్ర కార్యక్రమం
- బాబా రామ్‌దేవ్ యోగసాధనను తిలకించిన ముఖ్యమంత్రి
- యోగా సాధనతోనే శారీరక, మానసిక ఆరోగ్యం
- సాంకేతికతను వినియోగించుకోవాలి... బానిసలు కాకూడదు
- ప్రజారోగ్యం కోసం సంజీవని ప్రాజెక్టులో యోగాకు చోటు
- వికసిత్ భారత్ సాధనే ప్రధాన లక్ష్యం
- చంద్రబాబు నిజమైన కర్మయోగి అని రామ్‌దేవ్ కితాబు
- ముగిసిన యోగాంధ్ర విశేష కార్యక్రమం

**అమరావతి, జూన్ 20 :** మన సంస్కృతి, విలువలే భారతదేశాన్ని విశ్వగురు స్థానంలో నిలిపాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. వీటిని కాపాడుకుని భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. యోగాంధ్రలో భాగంగా ఉండవల్లి గుహల వద్ద బాబా రామ్‌దేవ్ నిర్వహించిన యోగా సాధన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రామ్‌దేవ్ నేతృత్వంలో జరిగిన యోగభ్యాసాన్ని ముఖ్యమంత్రి తిలకించారు. ఈ సందర్భంగా చక్రాసనం, మయూరాసనం వంటి ఆసనాలను రామ్‌దేవ్ ప్రదర్శించారు.

**ఉండవల్లి గుహల విశిష్టత**

బాబా రామ్‌దేవ్‌తో తనకు 30 ఏళ్ల పరిచయం ఉందని చంద్రబాబు తెలిపారు. సాంకేతికతకు బానిసలు కాకుండా ఉండేందుకు ఆధ్యాత్మికత, యోగా ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. ఏపీని దేశానికి ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలని రామ్‌దేవ్‌ను కోరారు. ప్రస్తుత తరానికి యోగాను అలవాటు చేస్తే అద్భుతమైన భవిష్యత్తును అందించినట్లవుతుందని పేర్కొన్నారు. చారిత్రక ప్రాశస్త్యం ఉన్న ఉండవల్లి గుహల్లో పద్మనాభ స్వామి కొలువై ఉన్నారని తెలిపారు.

**ప్రకృతి వ్యవసాయం - సంజీవని**

ప్రధాని మోదీ యోగాకు అంతర్జాతీయ గుర్తింపు తెచ్చారని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని, 20 లక్షల మంది రైతులు ప్రకృతి వ్యవసాయంలోకి వస్తున్నారని చెప్పారు. ప్రజారోగ్యం కోసం అమలు చేస్తున్న సంజీవని ప్రాజెక్టులో యోగాసాధన, ప్రాణాయామం చేరుస్తున్నామని, ఇందులో రోగ నివారణకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నామని చంద్రబాబు తెలిపారు.

పేజి 2లో ▶

## పరేడ్ గ్రౌండ్ యోగాలో పాల్గొన్న ప్రముఖులు



అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో పెద్ద ఎత్తున యోగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారీగా ప్రజలు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు హాజరయ్యారు. తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ఎంపీలు ఈటల రాజేందర్, లక్ష్మణ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, సినీ నటులు నవీన్ పోలిశెట్టి, డింపుల్ హయాతి తదితరులు పాల్గొని యోగా సాధన చేశారు. ఏటా మాదిరిగానే యోగా కార్యక్రమం నిర్వహించినట్టు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. నిత్యం యోగా చేయడం వల్ల రుగ్మతల బారిన పడకుండా ఉండొచ్చని తెలిపారు.

## ఆరోగ్య భద్రతకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత

- కూటమి ప్రభుత్వం ఆరోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది
- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలి
- సంజీవని ద్వారా ఏటా 60 లక్షల మందికి ఆరోగ్య పరీక్షలు
- ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
- ఆగిరిపల్లిని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దాలి



**ఆగిరిపల్లి, జూన్ 20 :** రాష్ట్రంలో సంజీవని కార్యక్రమం ద్వారా ఏటా 60 లక్షల మంది ప్రజలకు 41 రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వారి వివరాలను ఆన్లైన్ లో పొందుపరుస్తున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. పేజి 2లో ▶

## ప్రకృతి వ్యవసాయక్షేత్రాన్ని పరిశీలించిన సీఎం చంద్రబాబు

- లింగంగుంట్లలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రం పరిశీలన
- రైతు నాగభూషణం సాగు విధానాలపై సీఎం ప్రశంస
- గానుగ నూనెలను పరిశీలించి కొనుగోలు చేసిన చంద్రబాబు
- సహజ ఉత్పాదనల తయారీ కేంద్రం సందర్శన
- వివిధ రకాల పంటల సాగుతో మెరుగవుతున్న జీవ వైవిధ్యం



## విదేశాల్లోనూ 'లేపాక్షి' షోరూమ్‌లు

- నేతన్నలకు గౌరవప్రద జీవనమే లక్ష్యం
- త్వరలో నేతన్న భరోసా పథకం
- ఉచిత విద్యుత్‌తో చేనేతల్లో వెలుగులు
- ఆప్కో, లేపాక్షి షోరూమ్‌ల ప్రక్షాళన
- నిఫ్ట్, చేనేత క్లస్టర్ల ఏర్పాటు




**అమరావతి, జూన్ 20 :** రాష్ట్ర వ్యాప్తంగా నేతన్నలు, హస్త కళాకారులు గౌరవప్రదమైన జీవనం సాగించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, త్వరలో నేతన్న భరోసా పథకానికి శ్రీకారం చుట్టనున్నామని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత తెలిపారు. అమరావతిలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. చేనేత రంగానికి పూర్వవైభవం తీసుకురావడానికి చేనేత వస్త్ర విధానం 2024-29 తీసుకొచ్చామని, దీని ద్వారా రూ.10 వేల కోట్ల పెట్టుబడుల ఆకర్షణతో పాటు 2 లక్షల మందికి పైగా ఉపాధి కల్పించడమే లక్ష్యమన్నారు. పేజి 2లో ▶

## తెలుగు సినీ ప్రముఖులకు పద్మశ్రీ పురస్కారాలు




- జూన్ 23న రాష్ట్రపతి భవన్‌లో పద్మ అవార్డుల ప్రదానోత్సవం
- ఆంధ్రప్రదేశ్ నుండి అవార్డులకు ఎంపికైన ఇద్దరు నటులు
- పద్మశ్రీ పురస్కారాలు అందుకోనున్న రాజేంద్ర ప్రసాద్, మురళీ మోహన్
- కళారంగంలో చేసిన విశిష్ట సేవలకు దక్కిన గుర్తింపు
- రెండు దశాబ్దాలుగా సేవా కార్యక్రమాల్లోనూ అగ్రగాములు

**విజయవాడ, జూన్ 20 :** 2026 సంవత్సరానికి సంబంధించిన పద్మ పురస్కారాల రెండో విడత ప్రదానోత్సవం జూన్ 23న రాష్ట్రపతి భవన్‌లో జరగనుంది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నుండి ఇద్దరు ప్రముఖ తెలుగు సినిమా నటులు గద్దె బాబు రాజేంద్ర ప్రసాద్, మాగంటి మురళీ మోహన్ ప్రతిష్టాత్మక పద్మశ్రీ అవార్డులను స్వీకరించనున్నారు. వీరిద్దరూ రాష్ట్రం నుండి కళల విభాగంలో ఈ పురస్కారానికి ఎంపికయ్యారు.

పేజి 2లో ▶

# పబ్లిక్ హెల్త్ క్యాపిటల్‌గా తెలంగాణ

## ఆరోగ్యమే అభివృద్ధికి అసలైన సూచిక




- పేదలకు అండగా నిలవడమే నిజమైన వైద్యం
- వైద్యం సామాన్యుడికి అందుబాటులో ఉండాలి
- వ్యాధి చికిత్స కంటే నివారణే మిన్న
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ప్రజల ఆరోగ్యమే అత్యున్నతమైన అభివృద్ధికి అసలైన నిదర్శనమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇండియా హెల్త్ సమిట్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వైద్య రంగ నిపుణులు, ప్రముఖ వైద్యులు, హాస్పిటల్స్, ఫార్మా, బయోటెక్నాలజీ, డిజిటల్ హెల్త్ రంగానికి చెందిన ప్రతినిధులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఆరోగ్యం అనేది కేవలం ఒక ప్రభుత్వానికి సంబంధించిన అంశం కాదన్నారు. ప్రతి ఒక్కరి ప్రాథమిక అవసరమని పేర్కొన్నారు. ఒక కుటుంబంలో ఎవరైనా అనారోగ్యానికి గురైతే ఆ కుటుంబం మొత్తం ఆర్థికంగా కుప్పకూలిపోతుందని, వారి జీవితాంతం దాచుకున్న పొదుపు మొత్తం ఒక్క క్షణంలో కరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పేదవాడు ఎటువంటి భయం లేకుండా ఆసుపత్రిలో అడుగుపెట్టేలా తక్కువ ధరకు వైద్యం అందుబాటులో ఉండాలన్నారు. దేశం ఆర్థికంగా ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్న తరుణంలోనే తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఎయిమ్స్ వంటి ఉన్నతమైన వైద్య విద్యాసంస్థలను స్థాపించి దేశానికి ఒక దిశను చూపించారన్నారు. పేద దేశంలో వైద్యం అనేది విలాసంగా మారకూడదనే ఉద్దేశంతో ఆనాడు పునాది వేశారన్నారు. అదేవిధంగా 1975లో ఇందిరా గాంధీ గారు తీసుకొచ్చిన సమగ్ర శిశు అభివృద్ధి సేవల పథకాన్ని గుర్తు చేశారు. రాజీవ్ గాంధీ హయాంలో తీసుకొచ్చిన యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్ ద్వారా దేశవ్యాప్తంగా వ్యాక్సినేషన్ ప్రక్రియను ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లారన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి నాయకత్వంలో వచ్చిన జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్, ఆశా వర్కర్ల వ్యవస్థ గ్రామీణ ఆరోగ్య ముఖచిత్రాన్ని మార్చివేసిందని గుర్తుచేశారు. పేజి 2లో ▶

# సవాళ్లు దాటుతూ సమాజసేవలో...

బసవతారకం ఆసుపత్రికి పాతికేళ్లు నిండుతున్న ఈ సందర్భం చాలా ఆనందాన్ని కలిగిస్తోంది. ఈ ఆసుపత్రి ఆలోచన పురుడు పోసుకున్న రోజు నుంచి జరిగిన అనేక సంఘటనలకు, కార్యక్రమాలకు, అభివృద్ధికి నేను ప్రత్యక్ష సాక్షిని. ఎన్టీఆర్ సినీ రంగంలో ఉన్నప్పుడే నాకు ఆయనతో కొంత పరిచయం ఉంది. కానీ వ్యక్తిగతంగా కలిసింది తక్కువే. ఎన్టీఆర్ సతీమణి బసవతారకం క్యాన్సర్ బారినపడటంతో ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు అమెరికా వచ్చారు. ఆ సమయంలో నేను 'స్లోన్ కేటరింగ్'లో పనిచేసేవాడిని. నేను ఆమెకు క్యాన్సర్ తగ్గించటానికి వైద్యం ప్రారంభించాను. ప్రపంచవ్యాప్తంగా అనేక మంది వైద్య నిపుణులు ఉండగా-- ఎన్టీఆర్ కుటుంబం నన్ను ఎంపిక చేసుకోవటం గర్వకారణమనే చెప్పాలి. నాకు వారి కుటుంబంతో మంచి సంబంధం ఏర్పడింది. ఒక రోజు ఆమె, తన కుటుంబ సభ్యులు మా ఇంటికి వచ్చారు. అప్పుడు ఆమె తన మనసులో ఉన్న ఆవేదనను నాతో పంచుకున్నారు. "డాక్టర్ గారు.. నేను ఒక ముఖ్యమంత్రి భార్యను కాబట్టి ఇంత దూరం వచ్చి వైద్యం చేయించుకోగలిగాను. కానీ మన రాష్ట్రంలోని సామాన్యుల పరిస్థితి ఏమిటి? వాళ్ల కోసం మీరే ఒక పెద్ద క్యాన్సర్ ఆసుపత్రి కట్టించాలి.. నేను ఎన్టీఆర్ గారికి కూడా చెబుతాను" అన్నారు. ఆసుపత్రికి బీజం పడటానికి ఆమె మాటలే కారణం. ఆమె ఇండియాకు తిరిగి వెళ్లిన తర్వాత ఎన్టీఆర్‌తో తన కోరిక గురించి చెప్పారు. కానీ ఆ కోరిక తీరకుండానే ఆమె మరణించారు. కానీ బసవతారకం కోరిక మాత్రం ఎన్టీఆర్ మనసులో నిలిచిపోయింది. దీనితో ఆయన ఆసుపత్రి ప్రారంభానికి ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఆసుపత్రిని ఎలా స్థాపించాలి? ఎలా నిర్వహించాలి? లాంటి అనేక విషయాల కోసం ఆయన నన్ను సంప్రదించటం మొదలుపెట్టారు.

ఎన్టీఆర్ సీఎంగా-- బసవతారకం ఆసుపత్రికి హైదరాబాద్‌లో స్థలాన్ని కేటాయించారు. కొండలు, రాళ్లు, రప్పలతో ఉన్న ఆ ప్రాంతాన్ని పది రోజుల్లోనే శుభ్రం చేయించి శంకుస్థాపనకు అద్భుతమైన ఏర్పాట్లు చేశారు. తాజ్ కృష్ణ హోటల్ నుంచి బంజారాహిల్స్ దాకా 'యూఎస్ఏ నుంచి వస్తున్న డాక్టర్ నోరికి స్వాగతం' అనే పోస్టర్లు పెట్టించారు. ఆ రోజు వేదికపై ఎన్టీఆర్ మాట్లాడుతూ 'నేను అందరికీ హీరో కావొచ్చు. కానీ వైద్య రంగంలో మన తెలుగువాడైన డాక్టర్ నోరి దత్తాత్రేయుడుగారే మనందరికీ హీరో' అని ప్రశంసించడం నా జీవితంలో మర్చిపోలేను. కార్యక్రమం పూర్తయిన తర్వాత ఎన్టీఆర్ నన్ను లంచ్‌కు ఆహ్వానించారు. ఎన్టీఆర్ భోజన ప్రియుడు. అందరికీ కొసరి కొసరి వడ్డించటం ఆయనకు ఒక సరదా! నేను అమెరికాలో ఉన్నాను కాబట్టి నాన్‌వెజిటేరియన్ అనుకున్నారేమో.. నా కోసం ప్రత్యేకంగా వైజాగ్ నుంచి రొయ్యలు తెప్పించారు. నేను స్వచ్ఛమైన వెజిటేరియన్‌ను. 'డాక్టర్ గారు.. మీ కోసం ప్రత్యేకంగా రొయ్యలు తెప్పించాం..' అని ప్లేటులో వడ్డించారు. నా చుట్టుపక్కల క్యాబినెట్ మంత్రులు కూర్చున్నారు. నాకు ఎలా రియాక్ట్ కావాలో అర్థం కాలేదు. టేబుల్ కింద ఒక చిన్న గిన్నె పెట్టి-- ఆయన పక్కకు చూస్తున్నప్పుడు రొయ్యలు దాంట్లో వేసేవాడిని! అలా ఆ రోజు లంచ్‌ను మేనేజ్ చేశా!

విధి ఎప్పుడూ ఒకేలా ఉండదు. రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు మారాయి. చెన్నారెడ్డి ప్రభుత్వం రావడంతో ఈ ప్రాజెక్టుకు బ్రేకులు పడ్డాయి. ఒక దశలో ప్రాజెక్ట్ పూర్తిగా ఆగిపోయి, సరిహద్దు గోడలు మాత్రమే మిగిలాయి. మాకు తీవ్ర నిరాశ ఎదురయింది. ఒక రోజు నేను, డాక్టర్ కాకర్ల సుబ్బారావు, డాక్టర్ కోడెల శివప్రసాద్ కలిసి ఎర్రమంజిల్‌లోని ఒక ఇరానీ హోటల్‌లో కూర్చుని టీ తాగుతున్నాం. 'నోరి గారు.. ఇది ఇక ముందుకు వెళ్లేలా లేదు. ఎవరూ ముందుకు రావట్లేదు' అని వాళ్లిద్దరూ నాతో అన్నారు. కొద్దిసేపు ప్రాజెక్టును ఎలా ముందుకు తీసుకువెళ్లాలో మాట్లాడుకున్నాం. 'ఆ పెద్దాయన ఎంతో ఆశతో పునాది వేశారు. దీనిని మనం ఎలాగైనా ముందుకు తీసుకువెళ్లాలి. ఒక ఆరు నెలలు గట్టిగా ప్రయత్నిద్దాం.. ఏదో ఒకటి చేద్దాం' అన్నాను. కానీ ఏం చేయాలో.. ఎలా చేయాలో నాకు కూడా అర్థం కాలేదు.

నేను అమెరికాకు వచ్చేశాను. అక్కడి నుంచి ఒక అంతర్జాతీయ లెక్చర్ కోసం జెరూసలేంలోని 'హదాసా' క్యాన్సర్ సెంటర్‌కు వెళ్లాను. ఆ సెంటర్ హెడ్ నా స్టూడెంట్. అతనిని-- 'మీది పెద్ద డబ్బున్న దేశం కాదు కదా, ఇంత పెద్ద ఆసుపత్రి ఎలా కట్టారు?' అని అడిగాను. "మాకు వాషింగ్టన్‌లో ఒక మహిళా సంఘం (హదాసా విమెన్స్ ఆర్గనైజేషన్) ఉంది. వారు మాకు ఫండ్స్ సేకరించి పంపుతారు' అని చెప్పాడు. ఆ మాటలు నాలో కొత్త ఆలోచనలు రేకెత్తించాయి. అమెరికాకు వచ్చిన వెంటనే ఇతర మిత్రులతో కలిసి 'అమెరికన్ తెలుగు విమెన్స్ ఆర్గనైజేషన్' (అట్వా)ను రిజిస్టర్ చేశాను. ఆ సంస్థకు మహిళలనే బాధ్యులుగా చేశాం. డాక్టర్ తులసి పోలవరపును అధ్యక్షురాలిగా, నా సతీమణి డాక్టర్ సుభద్ర నోరిని వైస్ ప్రెసిడెంట్‌గా నియమించాం. బసవతారకం ఆసుపత్రికి నిధుల కోసం ఫండ్ రైజింగ్ కార్యక్రమాలు ప్రారంభించాం. మొదటి కార్యక్రమంలోనే సుమారు ఐదు కోట్ల రూపాయల నిధులు సమకూరాయి. ఆ తర్వాతి కాలంలో కూడా అనేకసార్లు ఫండ్ రైజింగ్ కార్యక్రమాలు నిర్వహించాం. కేవలం డబ్బులు పంపటం మాత్రమే కాకుండా అత్యాధునిక మిషన్లను, టెక్నాలజీని కొనుగోలు చేసి ఆసుపత్రికి పంపటం మొదలుపెట్టాం.

'ఇంతింతై వటుడింతై..' అన్నట్లు ఆసుపత్రి నా కళ్ల ముందే పెరుగుతూ వచ్చింది. అనేక మంది దాతలు ఆసుపత్రి అభివృద్ధిలో తోడ్పడ్డారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక సీఎస్ఆర్ ఫండ్స్, ఎంపీల నుంచి ఫండ్స్ ఇప్పించడమే కాకుండా టాటా ఇనిస్టిట్యూట్ ద్వారా రూ.15 కోట్లతో ఒక రీసెర్చ్ వింగ్‌ను కూడా ఏర్పాటు చేయించారు. ఈ ఆసుపత్రికి మొదట డాక్టర్ శివప్రసాద్, ఆ తర్వాత డాక్టర్ కాకర్ల సుబ్బారావు చైర్మన్లుగా వ్యవహరించారు. ఆ తర్వాత బాలకృష్ణ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. నందమూరి కుటుంబం నుంచి చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన మొదటి వ్యక్తి ఆయనే. ఆసుపత్రి నిర్వహణలో కూడా స్టార్‌నని బాలకృష్ణ నిరూపించుకున్నారు. సబ్జెక్టును చురుగ్గా అర్థం చేసుకుంటూ, ఎన్నో ఒత్తిళ్లు తట్టుకుంటూ ఒక సమర్థవంతమైన అడ్మినిస్ట్రేటర్‌గా ఆసుపత్రి అభివృద్ధిలో

# పబ్లిక్ హెల్త్ క్యాపిటల్‌గా తెలంగాణ

మొదటిపేజీ తరువాయి

దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు ప్రవేశపెట్టిన 'ఆరోగ్యశ్రీ' పథకం పేదవాడి ఆరోగ్యానికి భరోసా ఇచ్చిందన్నారు. పేదరికం కారణంగా ఏ ఒక్కరూ చావుకు దగ్గర కాకూడదని కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతానికి నిదర్శనమని అన్నారు. రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు ఉచిత వైద్య సాయం అందిస్తూ, గుండె, కిడ్నీ వంటి ఖరీదైన జబ్బులకు సైతం పేదవాడు ధైర్యంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందేలా ఈ పథకం అండగా నిలిచిందన్నారు. వైద్య రంగంలో వస్తున్న టెక్నాలజీ, టెలిమెడిసిన్, సరికొత్త పరికరాలు కేవలం కార్పొరేట్ వర్గాలకే పరిమితం కాకుండా అట్టడుగు వర్గాలకు సైతం అందాలని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. నాయకత్వం అనేది ఒక సర్టిఫికేట్ కాదు, అదొక బాధ్యత అని వ్యాఖ్యానిస్తూ, సైన్స్ అనేది సామాన్యుడికి, టెక్నాలజీ అనేది పేదవాడికి సేవ చేయాలన్నారు. ప్రస్తుత వైద్య విధానం వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స అందించే 'ఇల్‌నెస్ కేర్' గా మాత్రమే ఉండిపోకూడదన్నారు. వ్యాధి రాకుండా ముందే నివారించే 'వెల్‌నెస్ కేర్' గా మారాలని ఉప ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఐసీయూల కంటే వ్యాధి నివారణెళి అత్యంత చౌకైన మార్గమని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ నేడు దేశంలోనే పబ్లిక్ హెల్త్ క్యాపిటల్‌గా అవతరించిందని భట్టి విక్రమార్క ప్రకటించారు. రాష్ట్రంలోని జిల్లా ఆసుపత్రుల బలోపేతం, వైద్య విద్యాసంస్థల విస్తరణ, నర్సింగ్ మరియు పారామెడికల్ రంగాలను ప్రోత్సహించడం ద్వారా వైద్య రంగాన్ని ముందుకు తీసుకువెళుతున్నామని అన్నారు. వైద్య రంగంలో పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యం అనేది కేవలం వ్యాపార లాభాల కోసం కాకుండా, ప్రభుత్వ ఆశయాలకు ప్రైవేట్ రంగానికి ఉన్న నైపుణ్యాలను జోడించి ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడానికే ఉపయోగపడాలని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వచ్చే దశాబ్ద కాలంలో వైద్య రంగానికి అవసరమైన మానవ వనరులను, నైపుణ్యాలను అందించడానికి తెలంగాణ పూర్తిగా సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం ప్రకటించారు. హైదరాబాద్‌లో ఉన్న బలమైన ఫార్మాస్యూటికల్ బేస్, మెడికల్ డివైజెస్ పార్క్, ఐటీ టాలెంట్ మరియు ప్రభుత్వ అండదండల వల్ల తెలంగాణ ప్రపంచంలోనే మెడికల్ ఎక్సలెన్స్ ఇకోసిస్టమ్‌కు కేంద్రంగా మారిందన్నారు. ఇక్కడి నుంచే భారతదేశానికి, ప్రపంచానికి ఉపయోగపడే సరికొత్త హెల్త్ కేర్ ప్రొటోకాల్స్, డయాగ్నోస్టిక్స్ మరియు డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌లు రూపుదిద్దుకోవాలని ఆకాంక్షించారు.

# విదేశాల్లోనూ 'లేపాక్షి' షోరూమ్‌లు



మొదటిపేజీ తరువాయి

అమరావతిలో పది ఎకరాల విస్తీర్ణంలో జాతీయ ఫ్యాషన్ టెక్నాలజీ సంస్థ ఏర్పాటుకు నిర్ణయించామన్నారు. రెండేళ్లలో రూ.246.41 కోట్ల విలువైన నూలు అందించి ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించామని, 50 ఏళ్లు నిండిన నేతన్నలకు పెన్షన్లు అందజేస్తున్నామని వివరించారు.

**ఉచిత విద్యుత్ పథకం అమలు**

చేనేత కుటుంబాలకు ఉచిత విద్యుత్ హామీని నెరవేర్చామని మంత్రి సవిత తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి 50,565 చేనేత కుటుంబాలకు ఉచిత విద్యుత్ పథకం అమలు చేస్తున్నామన్నారు. మగ్గాలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్లు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పథకం కోసం రూ.150 కోట్లు వెచ్చిస్తున్నామని, దీనివల్ల నేతన్నల కుటుంబాల్లో వెలుగులు నిండాయన్నారు. 90 శాతం సబ్సిడీతో మగ్గం పనిముట్లు అందజేస్తున్నామని, వస్త్రాలకు ప్రత్యేక గుర్తింపు కోడింగ్ ఇచ్చి నకిలీ వస్త్రాల అమ్మకాలకు అడ్డుకట్ట వేస్తున్నామని తెలిపారు. ధర్మవరంలో రూ.38.31 కోట్లతో మెగా చేనేత క్లస్టర్ నిర్మిస్తున్నామని, పిఠాపురం, మంగళగిరిలో చేనేత పార్కులు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.

**ఆప్కో, లేపాక్షి బ్రాండ్ల ప్రక్షాళన**

ఆప్కో, లేపాక్షి షోరూమ్‌లను ప్రక్షాళన చేసి పారదర్శకత పెంచేలా కంప్యూటరీకరణ చేపట్టామని మంత్రి సవిత తెలిపారు. ఆప్కో డిజిటలైజేషన్‌కు ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు 2025 లభించిందన్నారు. ఆప్కో ద్వారా 24 నెలల్లో రూ.190 కోట్ల అమ్మకాలు జరిగాయన్నారు. రాష్ట్రంలో 2.05 లక్షల హస్త కళాకారులను గుర్తించి ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని, విదేశాల్లోనూ లేపాక్షి షోరూమ్‌లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సంప్రదాయ సేవల ద్వారా ఆన్‌లైన్‌లోనూ హస్త కళల విక్రయాలు చేస్తున్నామన్నారు. అంతర్జాతీయ సదస్సులకు, వివిధ దేశాల వేడుకలకు ఏపీ హస్త కళల బహుమతి పెట్టెలు సరఫరా చేశామని వివరించారు.

**యువతకు ఉపాధి అవకాశాలు**

ఖాదీ, గ్రామీణ పరిశ్రమల మండలి ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం కింద వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించామన్నారు. నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల ద్వారా యువతకు, మహిళలకు ఉపాధి ఆధారిత కోర్సుల్లో శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి కల్పిస్తున్నామన్నారు. గత ప్రభుత్వ పాలనలో చేనేత రంగానికి తీవ్ర నష్టం జరిగిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో నేతన్నలు ఊపిరిపీల్చుకున్నారని తెలిపారు. ఈ సమావేశంలో చేనేత జౌళి శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి సిసోడియా, కమిషనర్ రేఖారాణి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య భద్రతకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత

మొదటిపేజీ తరువాయి

స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఆగిరిపల్లి మండలం నెక్కలం గొల్లగూడెంలో నిర్వహించిన పారిశుద్ధ్య కార్యక్రమంలో అధికారులతో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని తెలిపారు. 104 వాహనాల మాదిరిగా 904 వాహనాలలో మారుమూల గ్రామాల ప్రజల వద్దకే వెళ్లి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తారని, ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**పరిసరాల పరిశుభ్రత**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని మంత్రి పార్థసారధి పిలుపునిచ్చారు. పారిశుద్ధ్యాన్ని ప్రతి పౌరుడు బాధ్యతగా తీసుకుని వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతకు పాటుపడాలని కోరారు. గత ప్రభుత్వం పారిశుద్ధ్య కార్యక్రమాలను సక్రమంగా అమలు చేయని కారణంగా చెత్త పేరుకుపోయి ప్రజలు అనారోగ్యాల బారిన పడ్డారని విమర్శించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చెత్త నుండి విద్యుత్ ఉత్పత్తికి, తడిచెత్త నుండి సేంద్రియ ఎరువుల తయారీకి చర్యలు తీసుకున్నారని తెలిపారు. ప్లాస్టిక్ రీసైక్లింగ్ ద్వారా రోడ్ల నిర్మాణానికి వినియోగించే వినూత్న ఆలోచనను ప్రభుత్వం చేస్తోందని పేర్కొన్నారు.

**ప్లాస్టిక్ నిర్మూలన**

ఆగిరిపల్లి మండలాన్ని సంపూర్ణ పారిశుద్ధ్య మండలంగా తీర్చిదిద్ది రాష్ట్రానికే ఆదర్శంగా నిలపాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించి భావితరాలకు మంచి పర్యావరణాన్ని అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని మానివేసి గుడ్డ సంచులను ఉపయోగించాలని కోరారు. గ్రామీణాభివృద్ధికి వివిధ శాఖల అధికారులు, నాయకులు సమన్వయంతో పనిచేసి గ్రామాల్లోని రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, తాగునీరు వంటి సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

**స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ**

నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమం ప్రతి మూడు నెలలకోసారి శనివారం నాడు నిర్వహిస్తూ పారిశుద్ధ్య పనులు చేపడుతున్నట్లు తెలిపారు ప్రస్తుతం ప్లాస్టిక్ నిర్మూలన నినాదంతో ఈ కార్యక్రమం జరుగుతోందని చెప్పారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞను ప్రజలతో మంత్రి చేయించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# తెలుగు సినీ ప్రముఖులకు పద్మశ్రీ పురస్కారాలు

మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు పత్రికా సమాచార కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

**నటకిరీటి రాజేంద్ర ప్రసాద్**

చిత్ర పరిశ్రమలో హాస్యానికి సరికొత్త అర్థాన్ని ఇచ్చిన రాజేంద్ర ప్రసాద్ 1955లో కృష్ణా జిల్లా పటమట లంకలో జన్మించారు. సెరామిక్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన ఆయన, చెన్నై ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో బంగారు పతకం సాధించారు. నాలుగు దశాబ్దాల సినీ ప్రస్థానంలో 286కు పైగా చిత్రాల్లో నటించారు. ఆయనకు 8 నంది అవార్డులు, ఒక జాతీయ పురస్కారం, ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ లభించాయి. నటనతో పాటు మైమ్, మిమిక్రీ, సంగీతంలో ప్రవేశం ఉన్న ఆయన, 'మా' అధ్యక్షుడిగా కూడా సేవలందించారు. పేద పిల్లల చదువులకు, అనాథ శరణాలయాలకు, రంగాస్థల కళాకారులకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

**బహుముఖ ప్రజ్ఞాశాలి మురళీ మోహన్**

మరో పురస్కార గ్రహీత మాగంటి మురళీ మోహన్ 1940లో గుంటుపల్లిలో జన్మించారు. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబానికి చెందిన ఆయన 1973లో సినీ రంగ ప్రవేశం చేసి 350కి పైగా చిత్రాల్లో నటించారు. జయభేరి ఆర్ట్ ప్రొడక్షన్స్ ద్వారా 25 చిత్రాలను నిర్మించి నంది అవార్డులను అందుకున్నారు. ఏపీ స్టేట్ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా, 'మా' కీలక బాధ్యతల్లో సేవలందించారు. కేఎల్ విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ అందుకున్న ఆయన, రియల్ ఎస్టేట్ రంగంలోనూ రాణించారు. చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత వైద్య శిబిరాలు, మహిళల ఆరోగ్యం, క్యాన్సర్ నివారణపై అవగాహన కార్యక్రమాలు చేపట్టారు.

**రాజకీయ, సామాజిక సేవలు**

మురళీ మోహన్ తన ప్రజాదరణతో 2014లో రాజమండ్రి నియోజకవర్గం నుండి పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికయ్యారు. 2015 గోదావరి పుష్కరాల నిర్వహణలో కీలక పాత్ర పోషించి ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు. అటు రాజేంద్ర ప్రసాద్ కూడా వరదలు, తుఫానుల వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో బాధితులకు తక్షణ సహాయం అందిస్తూ అండగా నిలిచారు. కళారంగంతో పాటు సామాజిక సేవా రంగాలలో వీరిద్దరు చేసిన కృషిని గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారాలను ప్రకటించింది.

# విలువలను కాపాడాలి... భావితరాలకు అందించాలి



మొదటిపేజీ తరువాయి

**అమరావతి నిర్మాణం**

దేవతల రాజధాని అమరావతి స్ఫూర్తితో ప్రజా రాజధానిని నిర్మిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. నెట్ జీరో విధానంలో కాలుష్య రహిత రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దుతున్నామన్నారు. రాజధాని ప్రాంతంలో అభివృద్ధితో పాటు ఆధ్యాత్మికతకు, పర్యాటకానికి పెద్ద పీట వేస్తున్నామని, అమరావతి భవిష్యత్ నగరమని చంద్రబాబు స్పష్టం చేశారు.

**వికసిత్ భారత్ లక్ష్యాలు**

బాబా రామ్‌దేవ్ మాట్లాడుతూ, ఈ వయస్సులోనూ చంద్రబాబు ఎంతో ఆరోగ్యంగా ఉన్నారని, ఆయన విజన్ కలిగిన ముఖ్యమంత్రి అని కొనియాడారు. ప్రధాని మోదీ వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు. చంద్రబాబు తరహాలో ప్రతి ముఖ్యమంత్రి పనిచేస్తే వికసిత్ భారత్ 2047 లక్ష్యం ముందుగానే సాకారమవుతుందన్నారు.

**ఆధ్యాత్మిక అమరావతి**

చంద్రబాబు ప్రకృతి, యోగ ప్రేమికుడని, ఆయన నిజమైన కర్మయోగి అని బాబా రామ్‌దేవ్ కితాబిచ్చారు. అమరావతి ఇప్పుడు యోగ రాజధానిగా మారిందని, ఇక్కడి అందాలు స్విట్జర్లాండ్‌ను తలపిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయక్షేత్రాన్ని పరిశీలించిన సీఎం చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

**చిలకలూరి పేట, జూన్ 20 (సదా మీకోసం):**

అన్నదాత సుఖీభవ కార్యక్రమం సందర్భంగా పల్నాడు జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు లింగంగుంట్లలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతు గుడిపల్లి నాగభూషణం పొలాన్ని శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతు నాగభూషణం తాను చేపడుతున్న ప్రకృతి వ్యవసాయ విధానాన్ని ముఖ్యమంత్రికి వివరించారు. గత నాలుగేళ్లుగా ప్రకృతి వ్యవసాయం చేస్తున్నామని, దీనివల్ల పెట్టుబడి వ్యయం తగ్గడంతో పాటు భూసారం, దిగుబడులు పెరిగి వ్యవసాయం లాభదాయకంగా మారిందని తెలిపారు. నాగభూషణం లాంటి రైతులే ప్రకృతి వ్యవసాయానికి ఆదర్శంగా నిలుస్తారని సీఎం చంద్రబాబు కొనియాడారు.

**గానుగ నూనె కొనుగోలు**

ఇదే సమయంలో నాగభూషణానికి చెందిన ఆర్గానిక్ వేరుశనగ గానుగను కూడా ముఖ్యమంత్రి పరిశీలించారు. వేరుశనగ, నువ్వులు, కొబ్బరి తదితర నూనెగింజలను సహజ పద్ధతిలో గానుగ ద్వారా నూనె ఉత్పత్తి చేస్తున్నట్లు రైతు వివరించారు. ఇటువంటి సంప్రదాయ ఆధారిత పరిశ్రమలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాయని సీఎం అభిప్రాయపడ్డారు. తాము ఉత్పత్తి చేస్తున్న కోల్డ్‌ప్రెస్డ్ వేరుశెనగ నూనెను వినియోగించాలని రైతు కోరగా, ముఖ్యమంత్రి తన సతీమణి భువనేశ్వరితో ఫోన్లో మాట్లాడి ఒక లీటరు వేరుశనగ నూనెను అక్కడికక్కడే కొనుగోలు చేశారు.

**సహజ వనరుల కేంద్రం**

అనంతరం ముఖ్యమంత్రి గో ఆధారిత ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రాన్ని సందర్శించారు. జీవామృతం, ఘన జీవామృతం, వేపాస్త్రం వంటి సహజ వ్యవసాయ ఉత్పాదనలను స్థానికంగా లభించే వనరులతో తయారు చేసి రైతులకు అందజేస్తున్న విధానాన్ని చంద్రబాబు పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయం చేసేందుకు రైతులకు శిక్షణ, ప్రదర్శనలు, సాంకేతిక సహాయాన్ని కూడా ఈ కేంద్రం అందిస్తోందని రైతు తెలిపారు.

**జీవ వైవిధ్యం**

ఆ తర్వాత అక్కడ సాగు చేస్తున్న బొప్పాయి తోటను సీఎం పరిశీలించి, రైతు అందించిన బొప్పాయి పండును తిన్నారు. బొప్పాయితో పాటు వివిధ రకాల పంటల సాగు వల్ల జీవ వైవిధ్యం పెరగడంతో పాటు భూసారం, తేమ నిల్వ సామర్థ్యం మెరుగుపడుతోందని రైతు వివరించారు. చీడపీడల నివారణకు కూడా ఈ అంతర పంటల సాగు విధానం ఎంతగానో దోహదపడుతుందని నాగభూషణం ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలిపారు.

# ఒడిషాలో 47వేల కోట్లతో అభివృద్ధి పనులు

మొదటిపేజీ తరువాయి



కొత్త పరిశ్రమల స్థాపన ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గిరిజన యువతకు మెరుగైన విద్య, ఉపాధి అవకాశాలను అందించడం ద్వారా వారిని సాధికారత వైపు నడిపించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మోదీ పునరుద్ఘాటించారు. గిరిజన పిల్లలకు మెరుగైన విద్యా సౌకర్యాలు కల్పించేందుకు దేశవ్యాప్తంగా సుమారు 500 ఏకలవ్య మోడల్ స్కూళ్లను ప్రారంభించామని తెలిపారు. అంతకుముందు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ కలిసి పహాడ్‌పూర్ గ్రామంలోని 'సంతాలీ జాహిరా', 'హో జాహిరా' అనే పవిత్ర వనాలలో సంప్రదాయ పూజలు, ఆచారాలు నిర్వహించి దేశ శ్రేయస్సు కోసం ప్రార్థించారు. ప్రస్తుతం ఒడిశాలో పండుగ వాతావరణం నెలకొందని, గత వారమే 'గాన్ పర్దా' పండుగను ఘనంగా జరుపుకున్నారని, అలాగే జగన్నాథ రథయాత్ర, బరిపడ రథయాత్ర ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయని ఈ సందర్భంగా ప్రధాని గుర్తుచేశారు. ఈ ఉత్సవాల మధ్య 'ప్రజాస్వామ్యం, అభివృద్ధి' అనే పండుగ కూడా ఇక్కడ నడుస్తోందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

# రైతుల గోస పట్టని కాంగ్రెస్ ప్రభుత్వం..

**రైతు భరోసా రైతు బీమాకు ఎగనామం..**

**రైతుల సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం..**

**మాజీ మంత్రి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి..**

**మహేశ్వరం, జూన్ 20, జనసముద్రం న్యూస్:**

రైతుల గోస కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టడం లేదని, రైతుబంధు రైతు బీమాకు ఎగనామం పెట్టారని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మండిపడ్డారు. శనివారం మహేశ్వరం మండల కేంద్రంలోని పిఎస్ వై కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతుల సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని తెలిపారు. గత ప్రభుత్వంలో మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో రైతులను రాజులను చేసే విధంగా కృషి చేశారని ఆమె గుర్తు చేశారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందని ఆమె ఆవేదన వ్యక్తపరిచారు. గత ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిపి, సంక్షేమ పాలనను అందివ్వడం జరిగిందని అన్నారు. మిషన్ కాకతీయ ద్వారా వేలాది చెరువులను పూడికతీత పనులను చేపట్టి కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరు



అందించిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానికే దక్కుతుందని ఆమె తెలిపారు. దేశ చరిత్రలో తొలిసారిగా 24 గంటల ఉచిత విద్యుత్ ను అందించి వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులను తెచ్చాడని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ ప్రాంతానికి వచ్చినప్పుడల్లా కేసీఆర్ కుటుంబాన్ని తిట్టడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును ఒక సంకల్పంతో కట్టిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ కె దక్కుతుందని తెలిపారు. గతంలో తెలంగాణ రాష్ట్రాన్ని ఒక విజన్ తో ముందుకు నడిపారని పేర్కొన్నారు. రైతు చనిపోతే పైరవీలకు తావు లేకుండా ఒక గుంట ఉన్న రైతుకు రైతు బీమా సౌకర్యాన్ని కల్పించి 5 లక్షల రూపాయల చొప్పున అందజేయడం జరిగిందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి పూటకో మాట మాట్లాడుతూ ఆయన పాలన ఢిల్లీ పర్యటనలకే సరిపోతుందని ఆమె ఎద్దేవా చేశారు. రైతు భరోసా 15 వేల రూపాయలను ఇస్తామని చెప్పి ఎగొట్టడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వంలో రైతుబంధు కింద 72 వేల కోట్లు, రుణమాఫీ కి 29 వేల కోట్లు, రైతు బీమాకు 6,800 కోట్లకు పైగా రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని ఆమె తెలిపారు. పాలమూరు రంగారెడ్డి పనులను సగానికి పైగా గత ప్రభుత్వంలోనే చేపట్టినవని చెప్పారు. కేంద్రం చెప్పిన పంటలనే కొంటామని చెప్పి తెలంగాణ రైతులకు అన్యాయం చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. కాంగ్రెస్ చేస్తున్న మోసాలను రైతులు ప్రజానీకం చూస్తున్నారని అన్నారు. సమయం వచ్చినప్పుడు రైతులు, ప్రజానికం కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎంతమందికి రుణమాఫీ చేశారో చెప్పాలని ఆమె సవాల్ విసిరారు. మహిళా మణులను కోటీశ్వరులను చేస్తామని చెప్పిన మాటలు ఏమైనాయని ఆమె ప్రశ్నించారు. రాష్ట్రంలో రైతులు అల్లాడిపోతుంటే కాంగ్రెస్, బిజెపి ఎంపీలు ఏం చేస్తున్నారని అన్నారు. రైతులను ప్రత్యామ్నాయ పంటలను వేసుకోవాలని చెప్తున్నారు కానీ రైతులకు ఎందుకు భరోసాను కల్పించడం లేదని చెప్పారు. ప్రభుత్వానికి రైతాంగం పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదని ఆమె మండిపడ్డారు. రైతులకు ఇప్పటికైనా తగిన న్యాయం చేయాలని లేకపోతే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం, కందుకూరు మండలాల సహకార బ్యాంకు చైర్మన్లు మంచె పాండు యాదవ్, చంద్రశేఖర్ వైస్ చైర్మన్ దేవరంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, మహేశ్వరం, కందుకూరు మండలాల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆంగోత్ రాజు నాయక్, జయేందర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు చిలకమర్రి నరసింహ, మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్, ఉపసర్పంచ్ జోరల రమేష్ నాయకులు కరోల్ల చంద్రయ్య ముదిరాజ్, అంబయ్య యాదవ్, ఆనందం, లక్ష్మీ నరసింహారెడ్డి, సర్పంచులు, మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీటీపీఎస్ కాలుష్యంపై అధికారుల సమీక్ష సమావేశం.

**జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 20.**

**- కాలుష్యం పై అనేకమార్లు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు, రైతులు.**

**-రెండు నెలల్లో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకోవాలని సీఈ కి ఆదేశం.**

భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నుంచి వెలువడుతున్న కాలుష్యంపై ప్రజలు చేసిన ఫిర్యాదుకు స్పందించిన కాలుష్య నియంత్రణ శాఖ అధికారులు నమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహించారు. ఇటీవల వచ్చిన నమూనా ఫలితాల్లో కాలుష్య స్థాయిలు నిర్దేశిత ప్రమాణాలను మించాయని తేలడంతో అధికారులు సీరియస్‌గా స్పందించారు. ఈ నేపథ్యంలో కాలుష్య




నియంత్రణ శాఖ ఐఏఎస్ అధికారి గగులోతు రవి అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశానికి బిటిపిఎస్ చీఫ్ ఇంజనీర్ బిచ్చన్న నాయక్ హాజరయ్యారు. ఫిర్యాదు చేసిన ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు కూడా ఆన్‌లైన్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో పినపాక మండలం ప్రజలు ప్లాంట్ వల్ల ఏర్పడుతున్న కాలుష్యానికి సంబంధించిన ఫోటోలు, వీడియోలను అధికారులకు చూపించారు. కాలుష్య స్థాయి అన్ని పరిమితులను దాటడం తీవ్ర ఆందోళన కలిగించే విషయమని వివరించారు. నివేదికలపై స్పష్టత కోసం కాలుష్య నియంత్రణ శాఖ అధికారి జవహర్‌ను సంప్రదించగా, సేకరించిన నమూనాల పరీక్షా నివేదికలు పూర్తిగా ప్రామాణికమైనవేనని, ప్రస్తుత కాలుష్య పరిస్థితి సంతృప్తికరంగా లేదని ఆయన స్పష్టం చేశారు. నివేదికల్లో ఎలాంటి అవకతవకలు లేవని కూడా ధృవీకరించారు. ఈ సందర్భంగా బిటిపిఎస్ సిఈ బిచ్చన్న నాయక్‌కు వచ్చే రెండు నెలల్లోపు కాలుష్యాన్ని పూర్తిగా అదుపులోకి తీసుకురావాలని ఐఏఎస్ అధికారి గగులోతు రవి ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా పరిస్థితి మెరుగుపడకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా ఈ అంశాన్ని జెన్కో సిఎండి దృష్టికి తీసుకెళ్లాలని, ఉన్నత స్థాయిలో కూడా సమీక్ష జరగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజల ఫిర్యాదుపై అధికారులు స్పందించి కాలుష్య నియంత్రణకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే రాబోయే రెండు నెలల్లో కాలుష్య పరిస్థితిలో ఎలాంటి మార్పులు వస్తాయనే అంశంపై ప్రజలు నిఘా కొనసాగించాలని నిర్ణయించారు.

# యోగాతో ఆరోగ్యం--ఆనందం: అల్టిట్యూడ్ స్కూల్‌లో ప్రత్యేక కార్యక్రమాలు

**విద్యార్థుల్లో యోగా చైతన్యం పెంపొందించిన అల్టిట్యూడ్ హై స్కూల్**

**ఎల్కతుర్తి జూన్ 20(జనసముద్రం)**

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని సెయింట్ థామస్ అల్టిట్యూడ్ హై స్కూల్‌లో శనివారం ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని వివిధ యోగా ఆసనాలను ప్రదర్శించారు. యోగా ప్రాముఖ్యతను తెలియజేస్తూ ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పుష్కూరి కార్తీక్ రావు మాట్లాడుతూ, యోగా ప్రతి విద్యార్థి జీవితంలో ఒక ముఖ్యమైన భాగంగా ఉండాలని అన్నారు. యోగా శారీరక దృఢత్వాన్ని పెంపొందించడమే కాకుండా



మానసిక ప్రశాంతతను అందిస్తుందని పేర్కొన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఒత్తిడిని అధిగమించి ఏకాగ్రతను పెంపొందించుకోవడానికి యోగా ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతిరోజూ కొంత సమయం యోగాకు కేటాయించడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవచ్చని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మర్రి అశోక్ మాట్లాడుతూ, యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప సంపద అని అన్నారు. విద్యార్థులు చిన్న వయస్సు నుంచే యోగాను అలవాటు చేసుకుంటే ఆరోగ్యవంతమైన భవిష్యత్తును నిర్మించుకోవచ్చని



తెలిపారు. యోగా ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, క్రమశిక్షణ పెంపొందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మర్రి అశోక్, వైస్ ప్రిన్సిపల్ లింగం మొగిలి, వ్యాయామ ఉపాధ్యాయుడు కర్రె తిరుపతి, ఉపాధ్యాయులు సరిత, సురేష్, కృష్ణ, రమేష్, కావ్య, కవిత, అనుష, స్వప్న, గీత, రక్షణ, రమ్య, రచన, మౌనిక, భవాని తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం యోగా వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

# వల్భాపూర్ బడిలో నూతన విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ

**ప్రభుత్వ పాఠశాలల్లో చేరాలని సర్పంచ్ పిలుపు**

**తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశం**

**ఎల్కతుర్తి జూన్ 20(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్భపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బద్దం సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి గ్రామ సర్పంచ్ పొనగంటి శ్వేత శ్రీనివాస్, ఉపసర్పంచ్ అంబాల అనిల్ కుమార్ హాజరై పాఠశాలలో నూతనంగా చేరిన విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, రాతపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పొనగంటి శ్వేత మాట్లాడుతూ వల్లభపూర్ ఉన్నత పాఠశాలలో అంకితభావం, సుదీర్ఘ



అనుభవం కలిగిన సుశిక్షితులైన ఉపాధ్యాయుల బృందం ఉందని తెలిపారు. గత విద్యాసంవత్సరంలో పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని పేర్కొన్నారు. గ్రామంలోని బడి వయస్సు కలిగిన పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలోనే చేరి మన ఊరి బడిని అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు. పాఠశాలలో మంచి గ్రంథాలయం, ప్రయోగశాల, ఆటస్థలం వంటి సౌకర్యాలు ఉన్నాయని, ప్రభుత్వ పాఠశాలల్లో ఫీజుల భారం లేకుండా ఉచిత విద్య అందుతున్నదని



చెప్పారు. అలాగే ఉచిత మధ్యాహ్న భోజనం, పాఠ్యపుస్తకాలు, రాతపుస్తకాలు, ఏకరూప దుస్తులు విద్యార్థులకు అందజేస్తున్నట్లు తెలిపారు. ఉపసర్పంచ్ అంబాల అనిల్ కుమార్ మాట్లాడుతూ 2026--27 విద్యాసంవత్సరంలో పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, వెంకట సుహాసిని, వెంకట స్వామి, కల్యాణి, రమాదేవి, ప్రేమ్ ప్రసాద్ రావు, అఖిల తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం.

**జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 20.**

పినపాక మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ యోగా ఆసనాలను ప్రదర్శించి వాటి ప్రాముఖ్యతను వివరించారు. యోగ సాధన వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, నిత్య జీవితంలో



యోగాను భాగంగా చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. యోగా ద్వారా ఏకాగ్రత, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగా ఆసనాలు నిర్వహించారు. యోగా దినోత్సవం సందర్భంగా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని ప్రతిజ్ఞ చేశారు.

# భద్రకాళీ వేద పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**ఎల్కతుర్తి జూన్ 20 (జనసముద్రం)**

వరంగల్ మహానగరంలోని శ్రీ భద్రకాళీ సాంగవేద ఆగమ సంస్కృత విద్యాలయంలో ప్రవేశాల కోసం ఆసక్తి గల విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి, సహాయ కమిషనర్ రామల సునీత తెలిపారు. వైదిక స్మార్త ఆగమము, తైత్తరీయ కృష్ణ యజుర్వేద అధ్యయనంలో ప్రవేశం పొందేందుకు 8 నుంచి 12 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులు అర్హులు. మాతృభాషలో చదవడం, రాయడం వచ్చి ఉండటంతో పాటు ఉపనయన సంస్కారం, ఉపాకర్మోత్సర్జనం పూర్తి చేసి, సంధ్యావందనం, అగ్నికార్యం, బ్రహ్మయజ్ఞం అనుష్ఠానాలు చేయగలగాలి. అదనంగా 10 సంస్కృత శబ్దాలు (7 విభక్తులు) కంఠస్థంగా ఉండాలి. దరఖాస్తు ఫారాలు




జూన్ 21, 2026 నుంచి వేద పాఠశాలలో అందుబాటులో ఉంటాయి. పూర్తిచేసిన దరఖాస్తులను జూన్ 27, 2026లోపు వేదపాఠశాల కార్యాలయంలో సమర్పించాలి.

# ప్రమాద ఘటనలో డ్రైవర్‌కు ప్రాణదాతగా ఎమ్మెల్యే పాయం.

**జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 20.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలం, మొండికుంట పాలవాగు వద్ద జరిగిన ఇసుక లారీ ప్రమాదంలో క్యాబిన్‌లో ఇరుక్కుపోయి తీవ్ర అవస్థలు పడుతున్న డ్రైవర్‌ను రక్షించేందుకు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సమయస్ఫూర్తితో స్పందించి మానవత్వాన్ని చాటుకున్నారు. అటుగా ప్రయాణిస్తున్న ఎమ్మెల్యే పాయం ప్రమాదాన్ని గమనించి వెంటనే తన వాహనాన్ని ఆపి పరిస్థితిని పరిశీలించారు. లారీ క్యాబిన్‌లో డ్రైవర్ చిక్కుకుపోయి బయటకు రాలేని పరిస్థితిలో ఉండటాన్ని గుర్తించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వెంటనే ఐటీసీ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ప్రత్యేక రెస్క్యూ బృందాన్ని ఘటనాస్థలికి పంపించాలని ఆదేశించారు. ఐటీసీ రెస్క్యూ బృందం అత్యవసర పరికరాలతో వేగంగా ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టింది. క్యాబిన్‌లో



చిక్కుకున్న డ్రైవర్‌ను సురక్షితంగా బయటకు తీసేందుకు చర్యలు చేపట్టడంతో పాటు బాధితుడికి తక్షణ వైద్య సహాయం అందేలా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మానవతా దృక్పథాన్ని, సమయస్ఫూర్తిని అభినందించారు. ప్రమాద సమయంలో వెంటనే స్పందించి ఒక ప్రాణాన్ని కాపాడేందుకు చొరవ చూపిన ఎమ్మెల్యే సేవా తత్వాన్ని కొనియాడారు.

# డ్రగ్స్ రహిత సమాజంగా ఇతర మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పనిచేద్దాం సమాజాన్ని తీర్చిదిద్దుదాం



**అధికారులతో పాటు తాను కూడా ప్రతిజ్ఞ చేసిన పిఓఐటీడీఏ బి.రాహుల్.**

**జన సముద్రం న్యూస్ జూన్ 20 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**

అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ వేడుకల సందర్భంగా హెచ్‌ఎం వార్డెన్ లతో ప్రత్యేకంగా ప్రతిజ్ఞ చేయించడం జరిగిందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు.

శనివారం నాడు ఐటిడిఏ సమావేశం మందిరంలో ఈనెల 17 నుండి 26 వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగే అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం వేడుకలు జరుగుతున్నందున గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల, వసతి గృహాలలో చదివే విద్యార్థినీ విద్యార్థులకు మాదకద్రవ్యాల నివారణ పై విద్యార్థుల చర్చలు నిర్వహించడం, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా పిల్లలకు అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు ప్రతి



పాఠశాలలో నిర్వహించాలని హెచ్‌ఎం లకు సూచించారు. అనంతరం హెచ్‌ఎం వార్డెన్ లకు మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు. ప్రతిజ్ఞ నేను మాదకద్రవ్యాలపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని, నేను డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ నాతోపాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం కొనుగోలు మరియు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తానని, నేను డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పములో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేయుచున్నాను అని హెచ్‌ఎం వాటిల్లతో కలిసి ఐటీడీఏ పీవో ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని చందన ఖమ్మం డిడి విజయలక్ష్మి ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్ డిఎంజిసిసి సమ్మయ్య మరియు ఏసీఎంవోలు హెచ్‌ఎం వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వర్గీయ గుల్లపెల్లి బుచ్చిలింగం గారి 7వ వర్ధంతి

**జనసముద్రం న్యూస్, 20జూన్ 2026:**

కాగజ్‌నగర్ పద్మశాలి ముద్దుబిడ్డ, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కాగజ్‌నగర్ మున్సిపల్ మాజీ చైర్మన్ స్వర్గీయ శ్రీ గుల్లపెల్లి బుచ్చిలింగం గారి 7వ వర్ధంతి శనివారం పట్టణంలోని ఎల్లగౌడ్ తోటలో గల పద్మశాలి కమ్యూనిటీ హాల్‌లో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పలువురు పద్మశాలి సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ, స్వర్గీయ గుల్లపెల్లి బుచ్చిలింగం గారు చేసిన సేవలను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు గుల్లపెల్లి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి వడ్నాల వెంకన్న, కోశాధికారి కొక్కుల మురళి, సింధం చంద్రయ్య, గాదే వెంకటయ్య, నుతి సుదర్శన్, కొంపెల్లి సుదర్శన్, సుంక లింగమూర్తి, మార్త సత్యనారాయణ,



నిలిగొండ మొండయ్య, దండే నరసింహులు, మామిడాల రామకృష్ణ, తౌటం చంద్రమౌళి, మాచర్ల శ్రీనివాస్, గడదాసు శంకరయ్య, దండే భీమన్న, దండే లక్ష్మణ్, పొన్న రమేష్, వంగరి మొగిలి, నిలిగొండ సత్యనారాయణ, బైరి రమేష్, చేరాల శ్రీనివాస్, దాసరి తిరుపతి, తేలి శ్రీనివాస్, పేరాల రమేష్, అవధూత బాపూజీ, కొండ సతీష్, గడ్డం నాగయ్య తదితరులు, అలాగే పలువురు పద్మశాలి కులబాంధవులు పాల్గొన్నారు.

# భద్రాచలం ఐటీడీఏ పిఓ ను సన్మానించిన టెన్నిస్ అసోసియేషన్.

**జన సముద్రం న్యూస్ జూన్ 20 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా**

ఉత్తమ ఐటీడీఏ పీవోగా ఢిల్లీలో అవార్డు అందుకున్న 0దున గౌరవ సూచకంగా తన చాంబర్లో భద్రాద్రి కొత్తగూడెం టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ యుగంధర్ రెడ్డి, పాల్వంచ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు వై వెంకటేశ్వర్లు , కార్యదర్శి భాస్కర్ , అన్నం వెంకటేశ్వర్లు, వాసు , కబీర్ , డాక్టర్ వీర నాయక్, జి వెంకటేశ్వర్లు భద్రాచలం ఐటీడీఏ పీవో శ్రీ బి రాహుల్ నుఘనంగా సన్మానించారు.



# రైతు సంక్షేమం -- సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం!

**అన్నదాతకు అండగా ప్రభుత్వం... రాయచోటికి అభివృద్ధే ఎజెండా**
**సంక్షేమం -- సాగునీరు -- సమగ్రాభివృద్ధితో రాయచోటి రూపురేఖలు మారుస్తాం**
**ప్రజా సంక్షేమం -- మౌలిక వసతుల అభివృద్ధితో రాయచోటిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం**
**జలధార నుంచి గృహ నిర్మాణం వరకు... రాయచోటి అభివృద్ధికి సమగ్ర కార్యాచరణ**
**అధికారుల సమన్వయం -- ప్రజల సహకారంతో అభివృద్ధిలో రాయచోటి ముందంజ**
**రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మరియు జిల్లా మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**
**అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ నిధులను వ్యవసాయ పెట్టుబడులకు రైతన్నలు సమర్ధవంతంగా వినియోగించుకోవాలి**
**వరి సాగును తగ్గించి నీటి పొదుపు చేసే మైక్రో ఇరిగేషన్ విధానాలు,ఉద్యాన పంటలను రైతులు చేపట్టాలి**
**జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**





**రాయచోటి, జనసముద్రం న్యూస్ జూన్ 20:**

రైతు సంక్షేమం, సాగునీరు, సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం. అన్నదాతకు అండగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మరియు జిల్లా మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు.శనివారం రాయచోటి పట్టణంలోని సాయిశుభ కళ్యాణ మండపంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో.. పండుగ వాతావరణంలో అన్నదాత సుఖీభవ -- పీఎం కిసాన్ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు పీఎం కిసాన్ నిధులను, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ నిధులను 2026--27 ఆర్థిక సంవత్సరానికి తొలి విడత కింద జిల్లాలోని 1.64 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.110.77 కోట్ల ఆర్థిక సాయాన్ని వర్చువల్ గా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ రైతులు, కార్మికులు, విద్యార్థులు సహా అన్ని వర్గాలకు సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. రైతుల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అన్నదాత సుఖీభవ -- పీఎం కిసాన్ కార్యక్రమం ద్వారా గత ఏడాది రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో సుమారు 60 లక్షల మంది రైతులకు రూ.20 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. ఈ విడతలో రాయచోటి నియోజకవర్గంలోని సుమారు 34 వేల మంది రైతుల ఖాతాల్లో రూ.18 కోట్లు జమ చేయడం జరిగిందన్నారు. రైతు పెట్టుబడి భారం తగ్గించేందుకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని, యూరియా సబ్సిడీ, డ్రిప్ ఇరిగేషన్, ఎస్సీ--ఎస్టీలకు 90 శాతం, బీసీలకు 50 శాతం సబ్సిడీతో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తున్నామని పేర్కొన్నారు. గత రెండేళ్లలో రైతాంగానికి అనేక ప్రయోజనకర పథకాలు అమలు చేశామని, రైతుల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని తెలిపారు. జలధార పథకం ద్వారా చెరువులు, కాలువలు, నీటి వనరులను అనుసంధానం చేసి భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈ పథకం అన్నమయ్య జిల్లాలో విజయవంతంగా అమలవుతూ ఇతర ప్రాంతాలకు ఆదర్శంగా నిలుస్తోందని చెప్పారు. రాయచోటి ప్రాంతంలో చెక్‌డ్యామ్‌లు, చెరువుల పునరుద్ధరణ, కాలువల పూడిక తొలగింపు వంటి చర్యల ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసి భూగర్భ జలాలను పెంచే కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. మాండవ్య నది అభివృద్ధి, నీటి నిల్వ సామర్థ్య పెంపు కోసం చర్యలు ప్రారంభిస్తున్నామన్నారు. రాయచోటి పట్టణ తాగునీటి అవసరాల దృష్ట్యా రెండో పైప్‌లైన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, రాబోయే కాలంలో పట్టణ ప్రజలకు ప్రతిరోజూ తాగునీరు అందించేలా ప్రణాళికలు అమలు చేస్తామని పేర్కొన్నారు. జల్ జీవన్ మిషన్ కింద ఆరు మండలాలకు రూ.450 కోట్లతో ఇంటింటికీ తాగునీటి సరఫరా కార్యక్రమాన్ని వేగవంతం చేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, డ్రైనేజీలు, గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి వేగంగా కొనసాగుతోందని తెలిపారు. రోడ్ల నిర్మాణం, గుంతల మరమ్మతులు, గ్రామీణ కనెక్టివిటీపై ప్రత్యేక దృష్టి పెట్టామని చెప్పారు. రాయచోటిలో కొత్త బస్టాండ్, ఇండోర్ స్టేడియం, పార్కుల నిర్మాణం, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి, క్రీడా మౌలిక వసతుల విస్తరణ వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రజల సహకారం, అధికారుల సమన్వయంతో రాబోయే మూడేళ్లలో రాయచోటి నియోజకవర్గాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామని మంత్రి స్పష్టం చేశారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ... అన్నదాత సుఖీభవ -- పీఎం కిసాన్ పథకం కింద 2026--27 వ్యవసాయ సంవత్సరానికి తొలి విడత ఆర్థిక సహాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం 1,64 లక్షల మంది రైతులకు రూ.110.77 కోట్లను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతోందన్నారు. నియోజకవర్గాల వారీగా రాయచోటికి రూ.25.22 కోట్లు, మదనపల్లెకు రూ.13.25కోట్లు, పీలేరుకు రూ.25.20 కోట్లు, తంబళ్లపల్లెకు రూ.29.25 కోట్లు, పుంగనూరుకు రూ.17.85 కోట్లు రైతుల ఖాతాల్లో జమ అవుతున్నాయని వెల్లడించారు. రైతులు ఈ నిధులను వ్యవసాయ పెట్టుబడులకు సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని, వాతావరణ అంచనాల ప్రకారం వర్షాభావ పరిస్థితులు ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఇప్పటికే జూన్ నెలలో గణనీయంగా తక్కువ వర్షపాతం నమోదైందని, దీనివల్ల వ్యవసాయ కార్యకలాపాలు కొంత వెనుకబడ్డాయని చెప్పారు. బోరువెల్ ఆధారంగా వరి సాగును తగ్గించి, నీటి పొదుపు చేసే మైక్రో ఇరిగేషన్ విధానాలు, ఉద్యాన పంటల సాగు వైపు రైతులు మళ్లాలని సూచించారు. వ్యవసాయ, ఉద్యాన, మైక్రో ఇరిగేషన్ శాఖలు సమన్వయంతో రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జలధార పథకం ద్వారా ప్రస్తుతం నీటి అందుబాటు ఉన్నప్పటికీ రానున్న కాలంలో నీటి వినియోగంపై రైతులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనవసరంగా నీటి వృథా నివారించి నీటి సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు. రాయచోటి మున్సిపాలిటీ తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం రూ.124 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశామని, ఆ పనులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. వచ్చే ఒకటి నుంచి ఒకటిన్నర సంవత్సరాల్లో రాయచోటి తాగునీటి సమస్యకు పూర్తి పరిష్కారం చూపేలా జిల్లా యంత్రాంగం పనిచేస్తోందన్నారు. రాయచోటి, లక్కిరెడ్డిపల్లి, చిన్నమండెం ప్రాంతాల్లో మార్కెట్ యార్డుల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. లక్కిరెడ్డిపల్లిలో ప్రజల అవసరాల కోసం పబ్లిక్ వాష్‌రూమ్ నిర్మాణానికి రూ.7 లక్షలు కేటాయిస్తామని ప్రకటించారు. మాండవ్య నది అభివృద్ధి పనులకు రూ.2 కోట్లు మంజూరు చేశామని, బండ్‌పై వాకింగ్ ట్రాక్ కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాయచోటి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.అనంతరం అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ 2026-27 సంవత్సరం మొదటి విడత విడుదల చేసిన నిధులు మెగా చెక్కును మంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా రైతులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ముందుగా వ్యవసాయ, అనుబంధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను రాష్ట్ర రవాణా క్రీడ యువజన శాఖ మరియు జిల్లా మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సందర్శించారు.కార్యక్రమంలో రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ చైర్మన్ కే నాగేశ్వర నాయుడు ఏపీఐఐసీ డైరెక్టర్ కే భాస్కర్ రెడ్డి, ఆర్డీవో శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి శివనారాయణ, ఎల్ఆర్ పల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ షఫీ నాయక్, అటవీ, బెస్త, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్లు రెడ్డయ్య యాదవ్, మాన చంద్ర శేఖర్, ఎస్. మస్తాన్ బీ, వైస్ చైర్మన్లు మల్లికార్జున, శ్రీనివాసులు నాయుడు, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## బైకు హారన్ ల తో, డిజె శబ్దాలతో, కోలాటాల కేరింతలతో దద్దరిల్లిన రాయచోటి





**పసుపు జెండాలతో . విజయోత్సవ సభకు మంత్రి మండిపల్లి 10 వేల బైకులతో భారీ బైక్ ర్యాలీ..!**
**మంత్రి మండిపల్లి సారథ్యంలో కూటమి ప్రభుత్వ రెండేళ్ల విజయోత్సవ సభ ఘనంగా నిర్వహణ**

**రాయచోటి జనసముద్రం న్యూస్ జూన్ 20**

కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన సంక్షేమ విజయోత్సవ సభకు రాయచోటి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ, యువజన మరియు క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి భారీ బైక్ ర్యాలీతో ఘనంగా బయలుదేరారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని విజయోత్సవ సభకు తరలివెళ్లారు

బైకు ఆరన్లతో, డీజే శబ్దాలతో కోలాటం కేరింతలతో దద్దరిల్లిన రాయచోటి

సభలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ...దార్శనిక నాయకుడు, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం వైపు వేగంగా పయనిస్తోందని అన్నారు. రెండేళ్లలోనే అభివృద్ధికి కొత్త దిశను చూపుతూ సంక్షేమాన్ని ప్రతి ఇంటికి చేర్చిన ఘనత ముఖ్యమంత్రి గారికే దక్కుతుందని పేర్కొన్నారు.రాయచోటి నియోజకవర్గంలో గత రెండేళ్లలో ప్రతి రంగంలో విశేష పురోగతి సాధించామని మంత్రి తెలిపారు.అన్నదాత సుఖీభవ పథకం కింద 51,013 మంది రైతులకు సంవత్సరానికి ?20,000 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తూ సుమారు ?102.03 కోట్ల వార్షిక భరోసా కల్పిస్తున్నాం.దీపం ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం ద్వారా 34,521 కుటుంబాలకు లబ్ధి చేకూరగా, 2,56,359 ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసి ?20.49 కోట్ల ఆర్థిక సహాయం అందించాం. తల్లికి వందనం పథకం ద్వారా 76,442 మంది విద్యార్థులు, 52,047 మంది తల్లులు లబ్ధి పొందుతున్నారు.ఎన్టీఆర్ భరోసా పథకం కింద 37,555 మంది లబ్ధిదారులకు ప్రతి నెలా సామాజిక భద్రత పెన్షన్లు అందిస్తున్నాం. 395కు పైగా అభివృద్ధి పనులు చేపట్టి, సుమారు 210 కిలోమీటర్ల మేర రహదారులను అభివృద్ధి చేసి, 227 సీసీ రోడ్లు, 25 బీటీ రోడ్లు, 46 వంతెనలు, కల్వర్టులు, 11 డ్రైనేజీ పనులను పూర్తి చేశాం. ఇందుకోసం ?107 కోట్లకు పైగా వ్యయం చేశాం. 1,190 ఇంటింటి నల్లా కనెక్షన్లు, 617 గ్రామాలు మరియు ఆవాసాలకు సురక్షిత తాగునీటి సదుపాయం కల్పించి, 70 వేల మందికి పైగా ప్రజలకు జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రయోజనం చేకూర్చాం. 3 ఆసుపత్రులను అభివృద్ధి చేసి, 3 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేసి, 160 వైద్య పరికరాలను సమకూర్చి, 2,630 ఆరోగ్య శిబిరాల ద్వారా 64 వేల మందికి పైగా ప్రజలకు వైద్య సేవలు అందించాం.విద్యా రంగంలో 114 అదనపు తరగతి గదులు, 161 పాఠశాలల్లో తాగునీటి, మరుగుదొడ్ల సదుపాయాలు, 284 డిజిటల్ క్లాస్‌రూమ్‌లు ఏర్పాటు చేసి 10,409 మంది విద్యార్థులకు ప్రత్యక్ష ప్రయోజనం కల్పించాం. 6,475 గృహాలను మంజూరు చేసి, 3,583 గృహాలను పూర్తి చేసి, మరో 3,014 గృహాలను నిర్మాణ దశలో ఉంచాం.4,900కు పైగా స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేసి, 39 వేల మందికి పైగా మహిళలకు వివిధ జీవనోపాధి అవకాశాలు కల్పించడంతో పాటు మహిళా సంఘాలకు ?201 కోట్లకు పైగా రుణ సదుపాయాలు కల్పించాం.మంత్రి మాట్లాడుతూ, సూపర్ సిక్స్ హామీల అమలుతో పాటు యువత, మహిళలు, రైతులు, పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దుతానని, పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ విజయోత్సవ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త, అభిమానులకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాయచోటి నియోజకవర్గ అబ్జర్వర్ శ్రీమతి అన్నా అనిత యాదవ్ , ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. భారీ జనసందోహం, కార్యకర్తల ఉత్సాహం, ప్రజల విశేష స్పందన మధ్య విజయోత్సవ సభ విజయవంతంగా సాగడం కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న అపార విశ్వాసానికి నిదర్శనంగా నిలిచింది

## మాదిగ బిడ్డను బలి తీసుకున్న సిఐను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి.

**-అంబేద్కర్ విగ్రహానికి వినతి ఇచ్చి నిరసన.**
**-తమ దళిత బిడ్డకు న్యాయం చేయాలని ఆర్,డి,ఓ,కు వినతి.**
**-క్రాంతికి న్యాయం చేయకపోతే ఉద్యమం ఉధృతం చేస్తాం..**
**-ఎపి,యం,ఆర్,పి,యస్,**



**కుందుర్పి జూన్ 20, జన సముద్రం నూస్;**

క్రాంతి మాదిగ బిడ్డను బలి తీసుకున్న సిఐను వెంటనే అరెస్టు చేసి, కఠినంగా ఆయనను శిక్షించాలని ఎపి,యం,ఆర్,పి,యస్, నాయకులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. యం,ఆర్,పి,యస్, ఉద్యమ నాయకుడు పేరుపోగు, వెంకటేశ్వర్రావు వారి కుమారుడు, పేరుపోగు క్రాంతి కుమార్ సెల్ఫీ వీడియో లో ఆత్మహత్య చేసుకున్న విషయం గురించి సువర్ణ రాజు ఆదేశానుసారం, శనివారం ఎపి,యు,ఆర్,పి,యస్, అనంతపురం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కళ్యాణదుర్గపట్టణంలో డాక్టర్ బి,ఆర్, అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు.అనంతరం కళ్యాణదుర్గం ఆర్,డి,ఓ,అధికారి వారికి మా మాదిగ బిడ్డను బలితీసుకున్న సిఐ,నాగరాజును వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని వినతి పత్రంఇచ్చి ,ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ విషయంలో తమకు న్యాయం చేయాని పక్షంలో యం,ఆర్,పి,యస్, ఆధ్వర్యంలో ఉద్యమంను ఉదృతం చేస్తామని వారు హెచ్చరించారు. ముందుగా జైబీమ్, ఎపి,యం,ఆర్,పి,యస్, నాయకత్వం వర్ధిల్లాలి, దాసరి,సువరణ రాజు, నాయకత్వం వర్ధిల్లాలిని అంటూ నాయకులు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు, గూబనపల్లి నాగరాజు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, మీనుగ ఓబులేష్,జిల్లా గౌరవఅధ్యక్షులు, సాకే, చంద్ర,జిల్లా కన్వీనర్, దొణతిమ్మప్ప, సీనియర్ నాయకులు ,యర్ర కుళ్లాయప్ప, రామకృష్ణ,దాసంపల్లి రవి,తాలూకా గౌరవ అధ్యక్షులు, రవీంద్రప్ప, అధ్యక్షులు ,డాబా, రమేష్, అధికార ప్రతినిధి ,కే హనుమంతు రాయుడు, కోశాధికారి, దుర్గప్ప. బ్రహ్మసముద్రం మండల గౌరవ అధ్యక్షులు, శివలింగప్ప, అధ్యక్షులు మల్లికార్జున, శెట్టూరు గౌరవాధ్యక్షులు తదితరలు పాల్గొన్నారు.

## డ్రగ్స్ వద్దు - జీవితం ముద్దు





**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం.జూన్.20.**

**యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని సూచన..**
**యువతకు దిశా నిర్దేశం చేసిన ఎక్సైజ్ శాఖ సీఐ...**
**విద్యార్థిని,విద్యార్థులు డ్రగ్స్ కు బానిస కాకూడదు...**

కృష్ణాజిల్లా గుడివాడ పట్టణం అక్కినేని నాగేశ్వరావు కళాశాల నందు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.. డ్రగ్స్ వద్దు జీవితం ముద్దు అనే నినాదం... యువత డ్రగ్స్ కు బానిసలు కాకూడదని డ్రగ్స్ సేవించడం వల్ల ఎన్నో అనర్థాలు జరుగుతాయని ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. వెంకటరమణ విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. మీ పరిసర ప్రాంతాల్లో కానీ విద్యాసంస్థల్లో కానీ డ్రగ్స్ సేవిస్తున్న వారి యొక్క వివరాలు తమకు తెలియజేయవలసిందిగా కోరారు.సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో అక్కినేని నాగేశ్వరావు కళాశాల సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

## నాటు సారా విక్రయదారులపై ఎక్సైజ్ శాఖ దాడులు.

**జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 20.**



పినపాక మండల వ్యాప్తంగా అక్రమంగా నాటు సారా విక్రయాలకు పాల్పడుతున్న వారిపై ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రత్యేక దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా నాటు సారా విక్రయిస్తున్న ఏడుగురిని గుర్తించి అదుపులోకి తీసుకుని శనివారం తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఎదుట బైండోవర్ చేశారు.అక్రమ మద్యం విక్రయాలు, తయారీపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని, ప్రజల ఆరోగ్యానికి హానికరమైన నాటు సారా వ్యాపారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని అధికారులు హెచ్చరించారు. మండల పరిధిలో నాటు సారా తయారీ, విక్రయాలపై నిరంతర నిఘా కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు కూడా అక్రమ మద్యం విక్రయాలపై సమాచారం అందించి ఎక్సైజ్ శాఖకు సహకరించాలని అధికారులు కోరారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

## బూత్ నెంబర్ 147 లో జరిగిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ “సర్” ప్రోగ్రాం

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, జూన్ 20;**



మాచర్ల నియోజకవర్గం పట్లవీడు పంచాయతీ యర్రబాలెం గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ “సర్” ప్రోగ్రాం నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా యర్రబాలెం బిఎల్వో రాయంకుల వెంకట్రావు, రెవెన్యూ అసిస్టెంట్ వాడపల్లి కోటయ్య పాల్గొని గ్రామంలో సర్వే కార్యక్రమం చేపట్టారు. గ్రామస్తులు కూడా పాల్గొన్నారు.

## 281వ బూత్ లో జరిగిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ “సర్” ప్రోగ్రాం

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, జూన్ 20**




మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని 281వ బూత్ లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ “సర్” ప్రోగ్రాం శనివారం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో కారంపూడి పట్టణ మాజీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# మానసిక--శారీరక పటిష్టతకు యోగానే మార్గం..

**తమ హయాంలో రాయచోటి లో ప్రత్యేక యోగా కేంద్రం ఏర్పాటు**

**అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి**

**రాయచోటి జనసముద్రం న్యూస్ జూన్ 20**



యోగా ప్రతి ఒక్కరి జీవనశైలిలో భాగం కావాలని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగానే బలమైన పునాదిగా నిలుస్తుందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆధునిక జీవన విధానంలో పెరుగుతున్న ఒత్తిడులు, అనారోగ్య సమస్యలను అధిగమించేందుకు యోగా అత్యంత ప్రభావవంతమైన సాధనమని పేర్కొన్నారు. ప్రతిరోజూ కనీసం అరగంట నుంచి 45 నిమిషాల పాటు యోగా ఆసనాలు, ప్రాణాయామం వంటి శ్వాస వ్యాయామాలు చేయడం వల్ల శరీరానికి దృఢత్వం, మనసుకు ప్రశాంతత, జీవితానికి సానుకూల దృక్పథం లభిస్తాయని చెప్పారు.యోగా కేవలం వ్యాయామం మాత్రమే కాదని, మనస్సు ,శరీరం,ఆత్మలను ఏకం చేసే భారతీయ సంస్కృతికి చెందిన మహోన్నత జీవన విధానమని ఆయన వివరించారు. యోగా ద్వారా రోగనిరోధక శక్తి పెరిగి సంపూర్ణ ఆరోగ్యం, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలోనే గతంలో తమ హయాంలో రాయచోటి పట్టణంలోని డైట్ మున్సిపల్ పార్కులో ప్రత్యేక యోగా కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు ఉచిత యోగా శిక్షణ కార్యక్రమాలను అందుబాటులోకి తీసుకువచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అంతేకాకుండా ప్రజలు ఆహ్లాదకర వాతావరణంలో ఉదయం, సాయంత్రం వేళల్లో నడకలు, వ్యాయామాలు చేసుకునేందుకు డైట్ మున్సిపల్ పార్క్, నగరవనం వంటి సౌకర్యాలను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన వరం యోగా అని, నేడు అంతర్జాతీయ స్థాయిలో యోగాకు అపార గౌరవం, ఆదరణ లభించడం ప్రతి భారతీయుడికి గర్వకారణమన్నారు. పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాలు తదితర అన్ని స్థాయిల్లో యోగా ప్రయోజనాలపై విస్తృత అవగాహన కల్పించి ప్రతి ఒక్కరూ యోగాను ఆచరించేలా ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు మరింత కృషి చేయాలని కోరారు. ఆరోగ్యమే మహాభాగ్యం... యోగానే ఆరోగ్యానికి రాజమార్గం అని పేర్కొంటూ ప్రజలందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా చిట్టినేని విజయలక్ష్మి పదవి విరమణ మహోత్సవం

**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి జూన్ 20**





చిట్టినేని విజయలక్ష్మి పదవి విరమణ మహోత్సవము ప్రభుత్వ ఉన్నత పాఠశాల విజయపురి సౌత్ నందు శనివారం నాడు అంగరంగ వైభవంగా జరిగింది. విజయలక్ష్మి మెహర్ బాబా గురుకుల పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్ గా చేరి 2014 లో డిప్యూటేషన్ పై ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు జూనియర్ అసిస్టెంట్ గా వచ్చి పాఠశాల అభివృద్ధిలో చిలక భాగస్వామిగా మారారు. పాఠశాలల్లో దాదాపు నాలుగు లక్షల రూపాయల పనులను తమ సొంత నిధులతో అభివృద్ధి చేశారు. విజయలక్ష్మి మంచి క్రమశిక్షణ, అంకిత భావంతో విద్యార్థులకు ఎంతో సేవ చేశారు. మాచర్ల ఎంఈఓ కోట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ పదవులు కాలంతో పాటు ముగుస్తాయి కానీ విజయలక్ష్మి ఈ పాఠశాలలో చేసిన సేవలు శాశ్వతంగా నిలిచిపోతాయని అంతేకాకుండా సహనశీలి, శివ భావం ఉన్న వ్యక్తి మన పాఠశాలలో పనిచేయడం ఎంతో గర్వకారణం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి. జ్యోతి మాట్లాడుతూ విజయలక్ష్మి పదవి విరమణ చేయడం ఎంతో బాధాకరమని అటువంటివారు ఇంకా సర్వీసులో ఉంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రామ్మూర్తి, రసూల్, సుబ్బారావు, శివశంకర్, రత్నకుమారి, లతా జోన్స్ , అమర్ కుమార్ పాఠశాల గ్రామంలో ఉన్న వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలతో ఘనంగా వీడ్కోలు పలికారు.

# తిరువూరు సబ్ రిజిస్టర్ కార్యాలయం కుర్చీ కథ కంచికేనా ? సినిమా స్టోరీ ని తలపించిన బదిలీ రీపోస్టింగ్

- **పోస్టింగ్ ఆర్డర్ లేకుండా అధికార కుర్చీలో ఎలా కూర్చున్నారు ?**
- **అప్పటికే విధులు నిర్వహిస్తున్న అధికారి ఉండగా మరో అధికారి బాధ్యతలు ఎలా చేపట్టారు?**
- **ఆ శాఖపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతుందా ? చర్యలు తీసుకునే నాథుడే లేడా?**




తిరువూరు సబ్ రిజిస్టర్ కార్యాలయం కుర్చీ కదా కంచికేనా?

తిరువూరులో ఒక శాఖలో జరుగుతున్న పరిణామాలు ప్రస్తుతం ప్రజల్లో తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. సాధారణంగా ఒక అధికారిని బదిలీ చేయాలంటే సంబంధిత ఉన్నతాధికారుల నుంచి స్పష్టమైన ఉత్తర్వులు రావాలి. అలాగే కొత్త స్థానంలో విధులు స్వీకరించాలంటే పోస్టింగ్ ఆర్డర్ తప్పనిసరి. అయితే వెలుగులోకి వచ్చిన ఘటనలో ఈ నిబంధనలన్నింటినీ పక్కనపెట్టి వ్యవహరించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఆ పదవిలో విధులు నిర్వహిస్తున్న అధికారి కుర్చీలోంచి లేచి వాష్ రూమ్ కి వెళ్ళే సరికి మరో అధికారి అధికారిక పోస్టింగ్ ఆర్డర్ లేకుండానే అదే కుర్చీలో కూర్చొని వ్యవహారాలు చక్కబెట్టడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ వ్యవహారం ఆ శాఖలోనే కాకుండా ప్రజల్లో కూడా సంచలనంగా మారింది.సినిమా స్టోరీ ని తలపించిన బదిలీ రీపోస్టింగ్!సదరు అధికారి బదిలీ,అనంతరం రిపోస్టింగ్ వ్యవహారం సినిమా కథను కల్పించేలా సాగిందని ఉద్యోగ వర్గాల్లో చర్చ జరుగుతుంది. ఒకవైపు బదిలీ ఉత్తర్వులు వచ్చినట్లు ప్రచారం. మరోవైపు అధికారిక ఆదేశాలపై స్పష్టత లేకపోవడం,అదే సమయంలో సంబంధిత అధికారి తిరిగి అదే స్థానంలో కనిపించడం అనేక ప్రశ్నలకు కారణమవుతోంది. పోస్టింగ్ ఆర్డర్ లేకుండా కుర్చీలో కూర్చోవడం సమంజసమేనా ? పోస్టింగ్ ఆర్డర్ లేకుండా ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారిక బాధ్యతలు చేపట్టడం చట్టబద్ధమేనా అనే ప్రశ్న ఇప్పుడు ప్రధానంగా వినిపిస్తోంది. నిబంధనల ప్రకారం ఉత్తర్వులు లేకుండా బాధ్యతలు స్వీకరించడం సాధ్యం కాదని పరిపాలన నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అలాంటప్పుడు ఈ వ్యవహారం ఎలా జరిగిందనే అంశంపై శాఖ అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని ప్రజలు అంటున్నారు. చర్యలు తీసుకునే వారెవరు ?ఈ వివాదం రోజురోజుకు ముదురుతున్నప్పటికీ సంబంధిత శాఖ ఉన్నతాధికారులు ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లయితే ఎందుకు చర్యలు ఎందుకు లేవని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.అధికారులపై చర్యలు తీసుకునే వ్యవస్థ పనిచేస్తుందా లేదా ? అనే సందేహాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయిశాఖ ప్రతిష్టకు మచ్చ. ప్రభుత్వ శాఖలపై ప్రజలకు ఉన్న విశ్వాసం పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలనపై ఆధారపడి ఉంటుంది,అయితే ఇలాంటి ఘటనలు వెలుగులోకి రావడం వల్ల శాఖ ప్రతిష్ట దెబ్బతింటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోకపోతే శాఖ పై ప్రజల్లో విశ్వాసం మరింత సన్నగిల్లే ప్రమాదం ఉందని చెబుతున్నారు.అధికారుల నిర్లక్ష్యం ఎందుకు? విధుల్లో ఉన్న అధికారిని పక్కనపెట్టి మరో వ్యక్తి అధికారిక కుర్చీలో కూర్చొని నిర్ణయాలు తీసుకుంటే,దానిపై వెంటనే స్పందించాల్సిన బాధ్యత ఉన్నతాధికారులదే. కానీ ఇప్పటివరకు స్పష్టమైన వివరణ లేకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఈ వ్యవహారంలో ఎవరి పాత్ర ఎంత ? నిబంధనలు ఉల్లంఘించబడ్డాయా? అనే అంశాలపై సమగ్ర విచారణ జరపాలని ప్రజలు కోరుతున్నారు.

# దళిత మహిళను మోసం చేసిన కబాడీ ప్లేయర్ రాజేష్ ను - అతనికి సహకరించిన తల్లిదండ్రులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించాలి

- **దగా పడిన పాకిస్తాన్ మహిళ కాదు తెలుగు రాష్ట్రాల దళిత మహిళ!**
- **సర్కిల్ ఇన్స్పెక్టర్ వారు దగా పడి న్యాయం కోసం మిమ్మును ఆశ్రయించిన మహిళలను గౌరవించండి!**
- **మీ వద్దకు వచ్చిన ప్రైవేట్ పంచాయతీ దారుల మధ్య ఆడపిల్లలను!**
- **అడగరాని ప్రశ్నలు అడిగి మానసికంగా వేధించకండి!**
- **మరో ఇద్దరు ఆడపిల్లలను మోసపూరితంగా ట్రాప్ చేస్తున్న!**



- **కబడ్డీ ప్లేయర్ రాజేష్ పై తక్షణ చర్యలు తీసుకోవాలి!**
- **గ్రూపులు సాక్షాలు ఆధారాలు కావాలా సీఐ సారు!**




ఖమ్మం జిల్లా వైరా గ్రామానికి చెందిన కబాడీ ప్లేయర్ దుగ్గిరాల రాజేష్ మాయ మాటలతో మోసపూరితముగా ఇంటిలో ఉన్న మహిళను తీసుకొని పోయి బలవంతంగా పెళ్లి చేసుకుని బలవంతముగా చేయరాని వ్యాపారాలు సేవించి వచ్చిన డబ్బుతో జోధాను ఆన్లైన్ బెట్టింగులు గంజాయి బ్యాచ్ లతో కలిసి తిరిగి కొడుతూ మానసికంగా వేధిస్తు లక్షలు అప్పులు చేయించి ఉన్న భూమిని కూడా తాకట్టులో పెట్టించి వచ్చిన డబ్బులతో ఆన్లైన్ బెట్టింగులు కాసి రాజేష్ తల్లిదండ్రులకు పంపించు కుంటూ అప్పులు చేసి మహిళను నడిరోడ్డుపై వదిలేసి వారి స్వగ్రామానికి తల్లిదండ్రులు వద్దకు ఉడాయించిన కబాడీ ప్లేయర్ రాజేష్ మరో ఇద్దరు మహిళలను మోసపూరితంగా మాయమాటలతో ట్రాప్ చేస్తున్న రాజేష్ ఆడపిల్లల జీవితాలతో ఆడుకోకుండా తక్షణమే రాజేష్ పై ఉన్న ఫిర్యాదుని పరిగణలోకి తీసుకొని రాజేష్ ను వారి కుటుంబాన్ని రిమాండ్కు తరలించాలని కోరుతున్న మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి.

# పీఎం కిసాన్, రైతు భరోసా సొమ్ము జమ కావడం లేదు

**అధికారులకు విన్నవించినా ఫలితం లేదు**

**సవరణలకు ప్రస్తుతం అవకాశం లేదంటున్న అధికారులు**

**మొగల్తూరు / వీరవాసరం జూన్ 20 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

పీఎం కిసాన్, రైతు భరోసా పథకాల కింద అందాల్సిన ఆర్థిక సాయం పలువురు రైతుల ఖాతాల్లో జమ కాకపోవడంతో మొగల్తూరు మండలంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వివరాల్లోకి వెళితే మొగల్తూరు మండలం నక్కవారిపాలెం గ్రామానికి చెందిన గుడాల రమ్యదుర్గ కు రాయకుదురు గ్రామం వీరవాసరం మండలంలో 50 సెంట్లు పంట భూమి కలదు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పీఎం కిసాన్ రైతు భరోసా సాయం అందక రైతు తీవ్ర ఇబందులు ఎదుర్కొంటున్నట్లు మీడియా ముందు వాపోయారు. సంబంధిత అధికారులకు విన్నవించుకున్న ప్రస్తుతం సర్వర్లో మార్పులకు అవకాశం లేదని బదిలిస్తున్నారు. గత ఐదు దపాలుగా సొమ్ము తన బంక్ కాతలో జమ కావడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరి పంటల సాగు కోసం ఈ నిధులపై ఆధారపడిన రైతులు సొమ్ము రాక ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ సమస్యపై సంబంధిత అధికారులకు పలుమార్లు విన్నవించుకున్నప్పటికీ ఎలాంటి పరిష్కారం లభించలేదని రైతులు ఆరోపిస్తున్నారు. భూ వివరాలు, ఆధార్, బ్యాంకు ఖాతా వివరాల్లో ఉన్న లోపాల కారణంగా కొందరికి సొమ్ము నిలిచిపోయిందని అధికారులు చెబుతున్నప్పటికీ, వాటి సవరణకు ప్రస్తుతం అవకాశం లేదని వెల్లడించినట్లు రైతులు తెలిపారు. సవరణలకు అవకాశం కల్పించి అర్హులైన ప్రతి రైతుకు పీఎం కిసాన్, రైతు భరోసా నిధులు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. సమస్య పరిష్కారం కాకపోతే ఉన్నతాధికారులను కలిసి తమ గోడును వినిపిస్తామని హెచ్చరించారు.

# దాతల సహకారంతో శ్రీ వాసవి సేవా అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో మహా అన్నదాన కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, మాచర్ల నియోజకవర్గం, కారంపూడి, జూన్ 20 ;**





పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలో గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద ప్రతి శనివారం శ్రీ వాసవి సేవ అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో ఈ శనివారం దాతలుగా చిట్టిప్రోలు ప్రవీణ్ కుమార్ ధర్మపత్ని ధనలక్ష్మి శివ సాయి ఆర్యభవన్ మంగళగిరి, ఇల్లూరి పుల్లయ్య ధర్మపత్ని ఆదిలక్ష్మి ఒపిచర్ల, తొలిచూరి శరత్ బాబు ధర్మపత్ని భాగ్యలక్ష్మి గుంటూరు, యేచూరి రాఘవరావు ధర్మపత్ని భాగ్యలక్ష్మి హైదరాబాద్, గుండా హర్షత్ శ్రీ నారాయణ పుట్టినరోజు సందర్భంగా గుండా నరసింహారావు ధర్మపత్ని మౌనిక దాతలువారి కుటుంబ సభ్యులు సహకారం అందించారు. ఈ నారాయణ సేవా కార్యక్రమంలో శ్రీ వాసవి సేవా అన్నప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, అన్నప్రసాద మహిళా కమిటీ సభ్యులు కొల్లిపర వెంకటలక్ష్మి కుమారి, చింతల శారద, పల్లా పద్మ, గుండా మహేశ్వరి, ఊటుకూరి వాణి, సంకా. సింధు,భాను తేజ గుండా కమల కుమారి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారులు బిల్లులను డిజిటల్ పద్ధతిలోనే చెల్లించాలి.

**జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ - ఏ. లక్షుమయ్య.**

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూన్ 20**





ప్రతి ఒక్క విద్యుత్ వినియోగదారుడు విద్యుత్ బిల్లులను నగదు రూపంలో కాకుండా డిజిటల్ పద్ధతిలోనే చెల్లించాలి. బిల్లులను డిజిటల్ పద్ధతిలో చెల్లించే అవగాహన పోస్టరను సదరు కార్యాలయంలో నందు ఆవిష్కరించారు. కార్యాలయం కు వచ్చిన విద్యుత్ వినియోగదారులకు మొబైల్ ద్వారా డిజిటల్ అవగాహన కల్పించారు. బిల్లులను విద్యుత్ అధికారిక యాప్ ద్వారా కానీ, వెబ్ సైట్ ద్వారా కానీ బిల్లుపై ఉన్న క్యూఆర్ కోడు ద్వారా గాని, యూపీఐ యాప్ ల ద్వారా గాని విద్యుత్ బిల్లులను ఇంటి వద్ద నుంచి అయినా చెల్లించవచ్చును అని తెలియజేశారు.

గమనిక :- విద్యుత్ బిల్లు వచ్చిన రోజు నుండి 14 రోజుల లోపల బిల్లు చెల్లించినచో ఎటువంటి అదనపు రుసుము ఉండదు. ఇది ప్రతి ఒక్క విద్యుత్ వినియోగదారుడు గమనించవలెను.

ఈ కార్యక్రమంలో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ ఏ. లక్షుమయ్య, సీనియర్ అసిస్టెంట్లు ఎస్.ఖాదర్ వలీ, పి చరణ్, జూనియర్ అసిస్టెంట్ జాహ్నవి, శివయ్య, సుబ్బారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, లైన్ మెన్ .వేణు పాల్గొన్నారు.

# మంత్రి నారాయణను కలిసిన సీఎల్ వెంకట్రావు...

**జన సముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గ ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. జూన్. 20.**



ఏపీ మున్సిపల్ మంత్రి పి.నారాయణను రాష్ట్ర భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ సీఎల్ వెంకట్రావు మర్యాద పూర్వకంగా కలిశారు. నారాయణను దుశ్శాలువాతో సన్మానించిన ఆయనకు ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. డాక్టర్ సీఎల్‌తో పాటు పాపయ్య ఉన్నారు.

## ‘సింగ్ గీతం’లో నన్నెందుకు పెట్టుకోలేదు?: నాగ్‌అశ్విన్‌ను ప్రశ్నించిన ప్రభాస్





“నా వాయిస్‌లో ఏదైనా సమస్య ఉందా? నాకు పాటలు పాడటం రాదనుకున్నారా? నేను ప్రయోగాలు చేయలేదా? నన్ను ఎందుకు ‘సింగ్ గీతం’లో పెట్టుకోలేదు?” అని నాగ్‌అశ్విన్‌ను ప్రభాస్ సరదాగా ప్రశ్నించారు. లెజండరీ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు 94 ఏళ్ల వయసులో తెరకెక్కించిన చిత్రం ‘సింగ్ గీతం’. వైజయంతి మూవీస్ పతాకంపై దర్శకుడు నాగ్ అశ్విన్ నిర్మించారు. తాజాగా ఈ సినిమాను చూసిన ప్రభాస్.. నాగ్ అశ్విన్‌తో సరదాగా ముచ్చటించారు. ఆ వీడియో చూసేయండి.

## కమల్-రజనీ మల్టీస్టారర్‌లో శ్రుతి హాసన్.. వార్తలపై స్పష్టతనిచ్చిన నటి




కమల్ హాసన్, రజనీకాంత్ ప్రధాన పాత్రలో ఓ మల్టీ స్టారర్ రానున్న విషయం తెలిసిందే. దీనికి సంబంధించి రోజుకో వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇందులో శ్రుతిహాసన్ నటించనున్నట్లు రూమర్స్ వచ్చాయి. తాజాగా వాటిపై శ్రుతి (Shruti Haasan) స్పందించారు. తాను ఈ ప్రాజెక్ట్‌లో నటించడం లేదని స్పష్టం చేశారు.రజనీకాంత్, కమల్ హాసన్‌లతో (Kamal Haasan) ఇటీవల కొంత సమయం గడిపినట్లు శ్రుతి హాసన్ తెలిపారు. అప్పటినుంచి ఈ వార్తలు వస్తున్నాయని.. కానీ తాను ఈ చిత్రంలో భాగం కాదని స్పష్టంచేశారు. ఈ సినిమా కోసం తాను కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. ‘కూలీ’లో రజనీకాంత్‌తో (Rajinikanth) కలిసి నటించిన తర్వాత తాను వ్యక్తిగతంగా తలైవాకు వీరాభిమానిగా మారినట్లు చెప్పారు. ఈ మల్టీ స్టారర్ సూపర్ హిట్ అవుతుందన్నారు. ఇద్దరు అగ్ర హీరోలు కలిసి నటిస్తున్నారని ఈ చిత్రం విడుదలైన రోజు ఇండస్ట్రీలో పండగ వాతావరణం నెలకొంటుందని అన్నారు.‘కమల్‌హాసన్ వర్సెస్ రజనీకాంత్’ అనే వర్కింగ్ టైటిల్‌తో (KHxRK) రూపొందుతున్న ఈ చిత్రానికి నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. 47 ఏళ్ల తర్వాత మళ్లీ కమల్-రజనీ కలయికలో రానుండడంతో దీనిపై ఆసక్తి నెలకొంది. నెల్సన్ గతంలో రజనీకాంత్‌తో ‘జైలర్’ తీసి విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ‘జైలర్ 2’ చేస్తున్నారు. ఆ వెంటనే కమల్ - రజనీకాంత్ కలయికలో సినిమాని రూపొందిస్తుండడం విశేషం.

## ‘మా ఇంటి బంగారం’ సక్సెస్.. కలెక్షన్స్ వివరాలను పంచుకున్న సమంత




: సుదీర్ఘ విరామం తర్వాత ‘మా ఇంటి బంగారం’తో వెండితెరపై మెరిశారు నటి సమంత. ఆమె ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమా తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చి పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. సమంత నటన అదిరిపోయిందంటూ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ విజయంపై ఆనందం వ్యక్తంచేస్తూ ఆమె పోస్ట్ పెట్టారు. మొదటిరోజు రూ.13.15 కోట్లు వసూలు చేసినట్లు తెలిపారు (Maa Inti Bangaaram Collections). ఈ విజయం తనకు ఎంతో విలువైనదని పేర్కొన్నారు.“మా ఇంటి బంగారానికి వస్తోన్న ఆదరణను చూస్తుంటే ఆనందంగా ఉంది. కథ బాగుంటే ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారని మరోసారి రుజువైంది. ఈ చిత్రానికి చిన్న పిల్లల నుంచి పెద్దల వరకూ థియేటర్‌లకు ఉత్సాహంగా తరలి వస్తున్నారు. ఆ వీడియోలు చూస్తుంటే నాకు ఎంతో సంతోషంగా ఉంది. అన్నిటికంటే ముఖ్యమైన విషయం ఏంటంటే.. మహిళా ప్రాధాన్యమున్న సినిమాకు మొదటిరోజు ఈ స్థాయిలో వసూళ్లు రావడం గొప్ప విషయం. అగ్ర హీరోల సినిమాలకు మాత్రమే మొదటిరోజు మంచి వసూళ్లు వస్తాయని ఎన్నో ఏళ్లుగా వింటూ వస్తున్నాం. అలాంటిది ఈ సినిమాను (Maa Inti Bangaaram) ఈ స్థాయిలో ఆదరించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు. మా చిన్న నిర్మాణసంస్థ పెద్ద విజయాన్ని సాధించింది” అని పోస్ట్‌లో రాసుకొచ్చారు.

## సోనమ్ కపూర్ సోదరి రూ.1.35 కోట్ల వజ్రాల దిద్దులు చోరీ



బాలీవుడ్ నటి సోనమ్ కపూర్ (Sonam Kapoor) సోదరి రియా కపూర్ (Rhea Kapoor) అద్దెకు తీసుకున్న రూ. 1.35 కోట్ల విలువైన వజ్రాల చెవి పోగులు చోరీకి గురయ్యాయి. ముంబయిలోని సహార్ పోలీస్ స్టేషన్‌లో ఈ ఘటనపై కేసు నమోదైంది. దీనికి సంబంధించి, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.‘ ‘న్యూయార్క్‌లో జరిగే ‘మెట్ గాలా’ ఫ్యాషన్ ఈవెంట్ కోసం రియాకపూర్ తన బృందంతో కలిసి ఏప్రిల్ 27న రాత్రి ప్రయాణమయ్యారు. ఈ ఈవెంట్ కోసం ముంబయిలోని రెండు జ్యువెలర్స్ దుకాణాల నుంచి రూ.66 లక్షల ఎమరాల్డ్ వజ్రాల దిద్దులు, రూ.69 లక్షల జాంబియన్ ఎమరాల్డ్ దిద్దులను ఆమె అద్దెకు తీసుకున్నారు. వీటి మొత్తం విలువ రూ. 1.35 కోట్లు. వీటిని రియా తనవద్ద ఏడేళ్లుగా పనిచేస్తున్న మేకప్ ఆర్టిస్ట్ సప్లీన్ సింగ్ హ్యాండ్ బ్యాగ్‌లో పెట్టారు. ఈవెంట్ ముగించుకుని ఏప్రిల్ 28 సాయంత్రం న్యూయార్క్‌లోని ఓ హోటల్‌కు చేరుకున్నారు. అక్కడ మరో టీమ్ మెంబర్ షిరీన్‌కు ఆ చెవిపోగులు ఇచ్చేందుకు మేకప్ ఆర్టిస్ట్ బ్యాగ్‌లోని బాక్సులను తెరిచిచూస్తే, అవి ఖాళీగా ఉన్నాయి. వజ్రాల దిద్దులు మాయం కావడంతో వారు ఆందోళనకు గురయ్యారు” అని పోలీసులు తెలిపారు.ముంబయికి తిరిగి వచ్చిన తర్వాత సప్లీన్ సింగ్ వెంటనే సహార్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు గుర్తుతెలియని వ్యక్తిపై చోరీ కేసు నమోదు చేశారు. అసలు ఈ దొంగతనం ముంబయి ఎయిర్ పోర్టులో జరిగిందా? లేక విమాన ప్రయాణంలో జరిగిందా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఓటీటీలోకి అర్జున్ ‘బ్లాస్ట్’.. స్ట్రీమింగ్ ఎక్కడంటే




చాలా రోజుల తర్వాత అర్జున్ తన యాక్షన్‌తో మెప్పించిన చిత్రం ‘బ్లాస్ట్’ (Blast). ఇటీవల ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఇప్పుడీ చిత్రం ఓటీటీ ఆడియన్స్‌ను అలరించేందుకు సిద్ధమైంది. నెట్‌ఫ్లిక్స్ (Netflix) వేదికగా జూన్ 25 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని నెట్‌ఫ్లిక్స్ అధికారికంగా వెల్లడించింది. కొన్ని రోజులుగా దీని ఓటీటీ తేదీపై వార్తలు వస్తున్నప్పటికీ నేడు నెట్‌ఫ్లిక్స్ అధికారిక తేదీని వెల్లడించింది. సుభాష్ కె రాజ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో ప్రీతీ ముకుందన్, అభిరామి, అర్జున్ చిదంబరం తదితరులు నటించారు.

**కథేంటంటే?**

నీల (ప్రీతీ ముకుందన్) ఓ మధ్యతరగతి అమ్మాయి. కరాటే స్పెషలిస్ట్. ఆమె తండ్రి రాజారామ్ (అర్జున్), తల్లి (అభిరామి) కూడా కరాటే మాస్టర్లే. ఆ కుటుంబం ఓ వైపు పిల్లలకు ఉచితంగా మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ ఇస్తూనే.. మరోవైపు మెడికల్ షాప్‌ని నడుపుతూ జీవితాల్ని సాఫీగా సాగిస్తుంటుంది. నీల కూడా ఉద్యోగం చేసుకుంటూనే.. తండ్రికి చేదోడువాదోడుగా ఉంటుంది. అలా ఓరోజు ఆమె షాప్‌లో ఉండగా.. కృపాకర్ (పవన్) గ్యాంగ్‌కి చెందిన ఓ రౌడీ ఆమెను బెదిరించి కొన్ని మందులు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తాడు. ఈ క్రమంలోనే ఆమె చేతిలో చావుదెబ్బలు తిని కటకటాలపాలవుతాడు. కానీ, తాను అలా అరెస్ట్ అయ్యాక.. ఆ కృపాకర్ గ్యాంగ్‌తో పాటు మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ అబ్రహం (అర్జున్ చిదంబరం).. నీల కుటుంబాన్ని అంతం చేయాలని ప్రయత్నిస్తారు. మరి ఆ తర్వాత ఏమైంది? అసలు కృపాకర్ గ్యాంగ్.. నీల కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకోవడానికి వెనకున్న కారణమేంటి? అన్నది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

## మెగా అభిమానులకు సర్‌ప్రైజ్.. ఇదిగో చిన్నారి క్లీంకార

మెగా అభిమానులకు ఊహించని సర్‌ప్రైజ్. రామ్‌చరణ్ (Ram Charan), ఉపాసనల (upasana konidela) ముద్దుల బిడ్డ క్లీంకారను ఎప్పుడెప్పుడు చూస్తామా? అని ఎదురు చూసిన వారి కల నెరవేరింది. మూడో పుట్టినరోజు సందర్భంగా క్లీంకారకు శుభాకాంక్షలు చెబుతూ చిన్నారి ఫొటోను ఉపాసన సోషల్‌మీడియా వేదికగా పంచుకున్నారు. అటు ఉపాసన, అటు రామ్‌చరణ్ క్లీంకారను ఇరు వైపులా ఎత్తుకుని నిలబడగా, చిరునవ్వులు చిందిస్తూ చిన్నారి కనిపించింది. ప్రస్తుతం ఈ ఫొటో సామాజిక మాధ్యమాల వేదికగా వైరల్ అవుతోంది. క్లీంకార 2023 జూన్ 20న జన్మించగా, ఈ ఏడాది ఫిబ్రవరిలో చరణ్, ఉపాసన దంపతులకు కవలలు జన్మించారు. అబ్బాయికి శివరామ్, అమ్మాయికి అన్వీరా దేవి అని పేరు పెట్టిన సంగతి తెలిసిందే.



### కూతురంటే ప్రాణం..

కథానాయకుడు రామ్‌చరణ్‌కు కుమార్తె క్లీంకార (klin kaara konidela) అంటే ప్రాణం. ఆమెకు గోరుముద్దలు తినిపించడంలో తనను మించినవారులేరని అంటారు. ‘క్లీంకారకు రోజుకు రెండు సార్లైనా నేను తినిపిస్తుంటా. అలా చేయడం నాకు చాలా ఇష్టం. నేను గోరుముద్దలు పెడితే.. గిన్నె మొత్తం ఖాళీ అవ్వాల్సిందే. ఆ విషయంలో నన్నెవరూ బీట్ చేయలేరు’ అని కుమార్తెపై ప్రేమను ఓ సందర్భంలో పంచుకున్నారు. షూటింగ్స్‌కు వెళ్లినప్పుడు తనను ఎంతగానో మిస్ అవుతున్నట్టు చెప్పారు. ఇక క్లీంకారతో ఉంటే తన తండ్రి చిరంజీవి పిల్లాడిగా మారిపోతారన్నారు. ‘నన్ను తాత అని పిలవకు బోరింగ్‌గా ఉంటుంది. చిరుత అని పిలువు’ అంటూ మురిసిపోతారని చెప్పారు.

## ‘కామ్రేడ్ కళ్యాణ్’.. ఫస్ట్ సింగిల్ రిలీజ్





శ్రీవిష్ణు కథానాయకుడిగా నటిస్తున్న కొత్త చిత్రం ‘కామ్రేడ్ కళ్యాణ్’. మహిమా నంబియార్ కథానాయికగా కనిపించనున్నారు. జానకిరాం మారెళ్ల దర్శకత్వంలో రానుంది. తాజాగా ఈ సినిమా నుంచి మొదటి పాటను చిత్రబృందం విడుదల చేసింది. ఓరియా పిల్లా అంటూ సాగే ఈ పాటను భాస్కరభట్ల రవికుమార్ రచించగా సిద్ శ్రీరామ్ ఆలపించారు.

## హీరోయిన్ల మధ్య పోటీ అనేది పాత అపోహ - రష్మిక



‘కాక్ టెయిల్ 2’లో తోటి నటి కృతి సనన్ తో తనకు పోటీ ఉందన్న వార్తలను నటి రష్మిక కొట్టిపారేశారు. ఇద్దరు హీరోయిన్లు కలిసి నటిస్తే వారి మధ్య విభేదాలు ఉంటాయన్నది పాత అపోహ అని, దానిని పూర్తిగా వదిలించుకోవాలని అన్నారు. ‘కృతితో కలిసి పనిచేయడం నాకు చాలా ప్రత్యేకం. ఈ సినిమా నాకొక మంచి స్నేహితురాలిని ఇచ్చింది. ‘కాక్ టెయిల్2’ షూటింగ్ సెట్‌లో పోటీతత్వం కంటే ఒకరికొకరు మద్దతు ఇచ్చుకోవడం, ప్రోత్సహించుకునే వాతావరణమే ఎక్కువగా ఉండేది. కృతి నేను కలిసి భోజనం చేశాం, షూటింగ్ విరామాల్లో నవ్వుకున్నాం, ఒకరి నటనను మరొకరం మెచ్చుకున్నాం. దీంతో మా మధ్య మంచి అనుబంధం ఏర్పడింది. ఆ నిజమైన ఆప్యాయత, సోదరీభావం తెరపై అందరికీ కనిపిస్తాయని ఆశిస్తున్నాను. ఇది నేను చేసిన అత్యంత అర్బన్ పాత్ర. చాలా రిఫ్రెషింగ్‌గా అనిపించింది. ఒకే తరహా ఇమేజ్‌లో ఇరుక్కుపోవడం నాకు ఇష్టం లేదు.” అని రష్మిక ఓ ఇంటర్వ్యూలో అన్నారు. విజయ్ దేవరకొండతో వివాహం తర్వాత రష్మిక నటించిన తొలి చిత్రం ఇదే. హోమీ అదజానియా దర్శకత్వంలో, షాహిద్ కపూర్, రష్మిక, కృతిసనన్ ప్రధాన పాత్రల్లో నటించిన రొమాంటిక్ కామెడీ చిత్రం ‘కాక్‌టైయిల్2’ జూన్ 19న థియేటర్లలోకి వచ్చింది. దీనికి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తోంది.


## ‘రణబాలి’.. అందుకే విజయ్, రష్మికలను ఎంపిక చేశా: రాహుల్ సాంకృత్యాన్







పెళ్లి తర్వాత విజయ్, రష్మిక కలిసి నటిస్తోన్న చిత్రం ‘రణబాలి’. బ్రిటిష్ పాలనలో ఒక జంట ప్రేమ ప్రయాణం ఎలా సాగిందో తెలుపుతూ రూపొందిస్తోన్న చిత్రమిది. రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో రానుంది. తాజాగా ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో దర్శకుడు (Rahul Sankrityan) నటీనటుల ఎంపిక గురించి మాట్లాడారు.2018లో రాహుల్ -విజయ్ కాంబినేషన్‌లో ‘టాక్సీవాలా’ రూపొందింది. దాని తర్వాత వీరి కాంబోలో తెరకెక్కుతోన్న రెండో చిత్రం ‘రణబాలి’. ఇందులో విజయ్ తిరుగుబాటు యోధుడిగా కనిపించనున్నారు. ఈ సినిమాలో విజయ్‌ను ఎంపిక చేయడంపై ఆయన మాట్లాడుతూ.. “1870లో సాగే ఈ సినిమాలో హీరో పాత్రకు గుర్రపుస్వారీలో పట్టు ఉండాలి. అలాగే ఫిజికల్‌గా ఫిట్‌గా ఉండాలి. విజయ్ (Vijay Deverakonda) మల్టీటాలెంటెడ్ హీరో. అతడు ఇంతకు ముందు ఎప్పుడూ గ్రామీణ నేపథ్యం ఉన్న




ఇలాంటి పాత్రలో నటించలేదు. నేను రాసుకున్న పాత్రకు సరిపోయే నటుడు అనిపించింది. అందుకే ఆయనను ఎంపిక చేశా” అని తెలిపారు.నిజ జీవితంలో విజయ్ భార్య రష్మిక (Rashmika) ఇందులో ఆయన సరసన జయమ్మగా కనిపించనున్నారు. ఆ పాత్ర కోసం చాలా మంది హీరోయిన్స్‌ను ఆడిషన్స్ చేసినట్లు దర్శకుడు చెప్పారు. “ఈ కథ దేశవ్యాప్తంగా ప్రేక్షకులకు అందించాలని మేం అనుకుంటున్నాం. పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు ఉన్న నటికోసం చాలా చర్చించాం. రష్మిక జాతీయస్థాయిలో గుర్తింపు ఉన్న నటి. అందుకే ఆమెను ఓకే చేశాం. ఈ సినిమాలో విజయ్- రష్మికల కెమిస్ట్రీ చాలా బాగుంటుంది. వాళ్లిద్దరూ సూపర్ జోడీ” అని వెల్లడించారు. 1854 నుంచి 1878 మధ్యకాలంలో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా, పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతోన్న ‘రణబాలి’ సెప్టెంబరు 11న ప్రేక్షకుల ముందుకు రానుంది

## నెహ్రూనగర్ 1వ లైన్ లో జరిగిన "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమం
## పాల్గొన్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి






**జనసముద్రంన్యూస్,మాచర్ల, జూన్ 20:**
మాచర్ల పట్టణంలోని నెహ్రూనగర్ 1వ లైన్ నందు ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానికంగా ఉన్న డ్రైన్లు క్లినింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే తో కలసి మాచర్ల నియోజకవర్గ టిడిపి నాయకులు యెనుముల కేశవరెడ్డి, పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు, మద్దిగపు చిన వెంకట్రామిరెడ్డి(టీడీపీ సీనియర్ నాయకులు), పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మద్దినేటి శాంతి, మున్సిపల్ కమిషనర్ వేణు బాబు, కొమెర శివ మరియు పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు ఈ ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## శ్రీ మత్స్య నారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**మొగల్తూరు జూన్ 20 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనంజయ్**
పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం పేరుపాలెం సౌత్ గ్రామం కనకదుర్గమ్మ బీచ్ లో వేంచేసి ఉన్న శ్రీ మత్య నారాయణ స్వామి వారి ఆలయం నందు శనివారం ఉదయం గ్రామానికి చెందిన సొసైటీ మాజీ అధ్యక్షుడ బర్రె సీతారామరాజు వీర్ల వెంకమ్మ కుమారుడు కృష్ణమోహన్ నాగలక్ష్మి మరియు కుమార్ స్వామి శాంతి కుమారి దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వారి ఆర్థిక సహకారంతో ఆలయాలలో భక్తులకు అన్నసంతర్పణ నిర్వహించారు. ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన పర్యవేక్షణ నిర్వహించారు.
గ్రామం నలుమూలల నుండి సుమారుగా 1000 మంది భక్తులు పాల్గొని శ్రీమత్యనారాయణ స్వామి వారి ప్రసాదమును స్వీకరించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## 12 సం,, మోడీ పాలన జాతీయ, అంతర్జాతీయ సంస్కరణలు

**- సాయి ఆచారి ఆధ్వర్యంలో.. "బి జె ఎం వై".. ఆదేశాల మేరకు ఘనంగా జరపడం, బిజెపి నాయకులు, కార్యకర్తలు హాజరు కావడం..**
**- కార్యక్రమానికి తిరుపతి జిల్లా బి జె ఎం వై అధ్యక్షులు బండారు పార్థసారథి, బిజె ఎం వై నాయకులు జై కృష్ణ అన్వేష్ హాజరు కావడం..**





**తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్ జూన్ 20 జనసముద్రం న్యూస్**
తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం లో రైల్వే కోడూరు మండలం టోల్గేట్ వద్ద మన ప్రియతమ నేత, దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారు సాధించిన 12 సం" సుపరిపాలన మరియు అద్భుత దేశ అభివృద్ధిని ప్రజలందరికీ వివరించేలా... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బి జె ఎం వై ఆదేశాల మేరకు, తిరుపతి జిల్లా రైల్వే కోడూరు మండలం లో టోల్ గెట్ దగ్గర ఒక ప్రత్యేక ఎగ్జిభిషేన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది..
ఈ కార్యక్రమం లో తిరుపతి జిల్లా బీజేవైఎం అధ్యక్షులు బండారు పార్థసారధి బీజేవైఎం నాయకులు జయకృష్ణ అన్వేష్ అలాగే రైల్వే కోడూరు నియోజకవర్గం సీనియర్ నాయకులు గడ్డం చంగల్ రాజు , తోట శ్రీనివాసులు, సాయం శ్రీధర్, బాలసుబ్రమణ్యం, సుబ్బారావు బీజేవైఎం నాయకులు సాయి ఆచారి, ప్రశాంత్ రెడ్డి, మహేష్, సుమంత్ తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది..

## విశ్వేశ్వర స్వామి ఆలయంలో చోరీ.
## హుండీ ఎత్తుకెళ్లిన దుండగులు





**మొగల్తూరు జూన్ 20 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**
పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం పేరుపాలెం సౌత్ గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం తెల్లవారుజామున చోరీ జరిగింది. గుర్తుతెలియని దుండగులు ఆలయ తలుపులను పగులగొట్టి లోపలికి ప్రవేశించి హుండీని ఎత్తుకెళ్లినట్లు గ్రామస్తులు తెలిపారు. స్థానికుల సమాచారం మేరకు, ఉదయం ఆలయానికి వచ్చిన భక్తులు తలుపులు ధ్వంసమైనట్లు గుర్తించి గ్రామస్తులకు సమాచారం అందించారు. అనంతరం చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలింపు చేపట్టగా ఆలయానికి సమీపంలోని పొలాల్లో హుండీ లభ్యమైంది. హుండీలో ఉన్న 40 వేల రూపాయలునగదును దుండగులు అపహరించి, ఖాళీ హుండీని అక్కడే పడవేసి వెళ్లినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం క్లూస్ టీం ఆధారాలు సేకరించి వేలిముద్రలను తీసుకుంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.
ఆలయంలో జరిగిన చోరీ ఘటనతో గ్రామంల ఆందోళన నెలకొంది. ఆలయ భద్రతను మరింత పటిష్టం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయాన్ని కొత్తపల్లి రమేష్, బల్ల నాగపండు, బల్ల బాబులు, వినుకొండ నాగబాబు తదితరులు వెల్లడించారు.


## 'అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్' నిధుల విడుదల





**తూర్పుగోదావరి/ సీతానగరం/ జూన్ 20/ జనసముద్రం న్యూస్ :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్' పథకం మొదటి విడత నిధుల విడుదల కార్యక్రమం శనివారం రాజానగరం ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా సీతానగరం మండల వ్యవసాయాధికారి గౌరీ దేవి మాట్లాడుతూ 2026-27 ఆర్థిక సంవత్సరానికి గానూ మండలంలోని 6,848 మంది రైతులకు అన్నదాత సుఖీభవ కింద రూ.342.40 లక్షలు, అలాగే 6,039 మంది రైతులకు పీఎం కిసాన్ (23వ విడత) కింద రూ.120.78 లక్షలు చొప్పున మొత్తంగా రూ.463.18 లక్షల లబ్ది చేకూరినట్లు తెలిపారు. మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో ఈ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని రైతులు వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఆందోళన చెందకుండా సహకార సంఘాలు, ప్రైవేట్ దుకాణాల ద్వారా కొనుగోలు చేయవచ్చని అధికారులు తెలిపారు. రైతులందరూ తప్పనిసరిగా ఏపీఏఐఎంఎస్ యాప్ ద్వారా తమ పంట వివరాలను నమోదు చేసుకుని ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## సచివాలయంలో అధికారుల నిర్లక్ష్యం.. ప్రజల ఆగ్రహం

**-సచివాలయ అధికారుల సీటు ఖాళీ.**
**- అధికార నిర్లక్ష్యం వల్ల తీవ్ర ఇక్కట్లు ప్రజలు.**
**- ఒక వ్యక్తిని సచివాలయానికి కాపలాగా ఉంచి వివిధ పనులలో అధికారులు.**
**- ఇలా అయితే ప్రజలకు సమస్యలు ఏం పరిష్కరిస్తారని బహిరంగ చర్చించుకుంటున్నారు**




**కుందుర్పి, జూన్ 20 (జనసముద్రం):**
మండల పరిధిలోని నిజవళ్ళి గ్రామ సచివాలయంలో అధికారుల నిర్లక్ష్య వైఖరి ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారితీస్తోంది. శనివారం జనసముద్రం విలేకరి సచివాలయాన్ని సందర్శించి పరిశీలించగా పలువురు అధికారులు కార్యాలయంలో అందుబాటులో లేకపోవడం గమనించారు.
ప్రజలకు ప్రభుత్వ సేవలను వేగవంతంగా అందించేందుకు ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయాల్లోనే అధికారులు లేకపోవడం పట్ల గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్న చిన్న పనుల కోసం దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొందని విలేకరుల ను సూటిగా ప్రశ్నించారు.
శనివారం మధ్యాహ్నం సుమారు 1:06 గంటల సమయంలో సచివాలయానికి వెళ్లిన విలేకరి అక్కడి పరిస్థితులను పరిశీలించాడు .
ఈ సందర్భంగా ఒక వ్యక్తి తన సమస్యకు సంబంధించి అధికారులను కలవడానికి వచ్చినట్లు తెలిసింది. అయితే సంబంధిత అధికారులు కార్యాలయంలో లేకపోవడంతో ఆయన నిరాశతో వెనుదిరిగినట్లు సమాచారం.
జనసముద్రం విలేకరి సచివాలయ సిబ్బందిని వివరణ కోరగా అధికారులు అధికారిక పనుల వల్ల బయటకు వెళ్ళారని తెలిపారు.
అయితే అధికారులు ఎప్పుడు తిరిగి వస్తారనే విషయంపైస్పష్టమైన సమాచారం ఇవ్వలేకపోయారు.
ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతోగ్రామసచివాలయవ్యవస్థనుతీసుకువచ్చింది . కానీ కొన్ని చోట్ల అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.
అలాగే ఉన్నతాధికారులు తరచూ తనిఖీలు నిర్వహించిసచివాలయాలపనితీరునుమెరుగుపరచాలని కోరుతున్నారు.
ఈ ఘటనపై సంబంధిత ఉన్నతాధికారులు దృష్టి సారించి, ప్రజలకు సకాలంలో సేవలు అందేలా చర్యలు తీసుకుంటారా లేదా అన్నది వేచి చూడాల్సి ఉంది. గ్రామ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేదిశగాఅధికారులుమరింతబాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్థానికులు కోరుతున్నారు.

## శంకుపర్తి గ్రామంలో గిరిజన రైతుల ఆందోళన
### అక్రమంగా ఆక్రమించిన భూములను చంద్రమోహన్ మారుతి తిరిగి అప్పగించాలని జనసేన మురళి డిమాండ్

**అనంతగిరి జనసముద్రం న్యూస్: జూన్ 21**
అనంతగిరి మండలం, గుమ్మకొట పంచాయతీ శంకుపర్తి గ్రామానికి చెందిన గిరిజన రైతుల భూములను అక్రమ మార్గాల్లో స్వాధీనం చేసుకున్నారని ఆరోపిస్తూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో గ్రామంలో భారీ ధర్నా నిర్వహించారు. జనసేన పార్టీ మండల అధ్యక్షుడు చిట్టం మురళి నాయకత్వంలో జరిగిన ఈ ఆందోళనలో గిరిజన రైతులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా బాధిత గిరిజన రైతులు మాట్లాడుతూ, తమ పూర్వీకుల నుంచి వస్తున్న భూములను కొందరు భూ వ్యాపారులు కుట్రపూరితంగా రికార్డులు మార్చి, నకిలీ పత్రాలు సృష్టించి స్వాధీనం చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని భూములపై అక్రమ రిజిస్ట్రేషన్లు నిర్వహించారని ఆరోపించారు.
జనసేన పార్టీ మండల అధ్యక్షుడు చిట్టం మురళి మాట్లాడుతూ, శంకుపర్తి గ్రామంలో గిరిజనుల భూములు పెద్ద ఎత్తున దోపిడీకి గురయ్యాయని అన్నారు. కొంతమంది వ్యక్తులు చట్టాలను తుంగలో తొక్కి, మృతి చెందిన వ్యక్తులు బ్రతికి ఉన్నట్లు చూపిస్తూ నకిలీ పత్రాలతో భూముల రిజిస్ట్రేషన్లు జరిపించారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.





అదేవిధంగా ఈ భూ అక్రమాలకు రాజకీయ అండదండలు ఉన్నాయని, అధికార హోదాలను అడ్డుపెట్టుకుని గిరిజనుల భూములను దోచుకునే ప్రయత్నాలు జరిగాయని మురళి ఆరోపించారు. గిరిజనుల హక్కులను కాలరాస్తూ జరిగిన ప్రతి అక్రమ వ్యవహారాన్ని వెలుగులోకి తీసుకువస్తామని స్పష్టం చేశారు.
"గిరిజనుల భూములు వారి జీవనాధారం. అలాంటి భూములను అక్రమంగా ఆక్రమించడం అత్యంత దుర్మార్గమైన చర్య. ఎంతటి ప్రభావశీలులు అయినా, ఎంతటి రాజకీయ పలుకుబడి ఉన్నా అక్రమాలకు పాల్పడిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. జనసేన పార్టీ గిరిజనుల పక్షాన చివరి వరకు పోరాటం చేస్తుంది. భూమి బకాసురుల నుంచి గిరిజనుల భూములను రక్షించడం కోసం అవసరమైతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం" అని మురళి హెచ్చరించారు.
గిరిజన రైతులు కూడా తమ భూములను తిరిగి అప్పగించే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని ప్రకటించారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి భూ రికార్డులను పరిశీలించి అక్రమ రిజిస్ట్రేషన్లను రద్దు చేయాలని వారు కోరారు.
ధర్నా అనంతరం గిరిజన రైతులు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మీ జిల్లా రాష్ట్ర నాయకులకు సమర్పించండి. అని మురళికి తెలిపారు భూములపై జరిగిన అక్రమాలపై ప్రత్యేక దర్యాప్తు నిర్వహించి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ఆక్రమిత భూములను అసలు యజమానులైన గిరిజన రైతులకు తిరిగి అప్పగించాలని జనసేన పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.
"గిరిజనుల భూములు గిరిజనులకే చెందాలి భూ దోపిడీదారుల ఆటలు ఇక సాగవు" అంటూ అనంతగిరి జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి మంగళ, నాయకులు, చంటి, గిరిజన రైతులు నినాదాలు చేశారు.

## రాయచోటిలో రాముడన్న ,జన ప్రభంజనం,,
## మంత్రి మండిపల్లి పై, కొమరా, ప్రశంసల జల్లు..

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూన్ 20:**
తెలుగుదేశం పార్టీ రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాయచోటి పట్టణ పురవీధుల్లో ఇసుక వేస్తే రాలనంతగా జన ప్రభంజనం తెలుగుదేశం నినాధానాలతో పోరెత్తించారని రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య తెలిపారు. అట్టడుగు స్థాయిలో ఉన్న వారికి సైతం అందుబాటులో ఉంటూ వారి ప్రతి సమస్యలో నేనున్నానంటూ ఒక నూతన ఒరవడిని మంత్రి రాంప్రసాద్ రెడ్డి సృష్టించారని దాని ఫలితం నేడు రోడ్లపై జన ప్రభంజనంగా మారిందని కొమరా వెంకట నరసయ్య మంత్రి మండిపల్లి పై ప్రశంసలు కురిపించారు. అందరికీ నేనున్నాడంటూ మంత్రి రాముడన్న ఇస్తున్న భరోసా రాయచోటి తెలుగుదేశం పార్టీలో నాయకులకు కార్యకర్తలకు సమస్యల పరిష్కారం కోసం వచ్చే సామాన్య ప్రజలకు తమకు రాముడన్న అండ ఉందన్న ఆత్మవిశ్వాసం పెంచిందన్నారు. తెలుగుదేశం పార్టీకి ఇదొక సానుకూల అనుకూల అంశమని అన్నారు.



రెండేళ్లలో రాయచోటి నియోజకవర్గం లో గత 20 సంవత్సరాలుగా పరిష్కారం కానీ ఎన్నో సమస్యలను ఈ రెండేళ్లలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి పరిష్కరించడం కారణంగా నియోజవర్గ వ్యాప్తంగా పార్టీకి మంత్రికి సానుకూల స్పందన ప్రజల నుంచి ఎదురవుతోందని వెంకట నరసయ్య అన్నారు. మారుమూల గ్రామాలకు బీటీ రోడ్లు దాదాపు అన్ని గ్రామాల్లో సిసి రోడ్లు వేయడంతో ముఖ్యంగా గ్రామీణ ప్రజలలో మంత్రి చిత్తశుద్ధిపై గట్టి నమ్మకం ఏర్పడింది అన్నారు. శనివారం రాయచోటి



పట్టణంలో జరిగిన భారీ ర్యాలీ మునుపెన్నడు జరగలేదని, ఉమ్మడి కడప జిల్లాలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి నిర్వహించిన విజయోత్సవ ర్యాలీ జన ప్రభంజనం తో మారుమోగి పోయిందని మంత్రిపై నరసయ్య ప్రశంసలు జల్లు కురిపించారు.

## అర్జీదారులను ఇబ్బంది పెట్టవద్దు




**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. జూన్.20.**
అర్జీదారులను ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బంది పెట్టకుండా సరైన సమాధానం చెప్పి...వారికి పని చేసి తగిన న్యాయం చేసేందుకు రెవిన్యూ ఉద్యోగులు కషి చేయాలని తహసీల్దార్ బి.లోకరాజు తెలిపారు.



శనివారం రెవిన్యూ డే కార్యక్రమాన్ని గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా రెవిన్యూ శాఖలో ప్రజలకు మంచి సేవలు అందించిన సీనియర్ ఉద్యోగులకు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్, ఎంఈఓ జి.గోపాలరావు, పంచాయితీరాజ్ ఏఈ జె.నాగేశ్వరరావు, డీటీ రత్నకుమారి, సీనియర్ అసిస్టెంట్పొట్లూరి శివకుమార్, ఆర్.ఐ హనుమంతరావు,వీఆర్వోలుతదితరులు పాల్గొన్నారు.



# మునికూడలి ఘాట్‌లో 'స స' కార్యక్రమం



**తూర్పుగోదావరి/ సీతానగరం/ జూన్ 20/ జనసముద్రం న్యూస్ :**
మునికూడలి ఘాట్ నందు 'స స' కార్యక్రమం జిల్లా గ్రామపంచాయతీ అధికారి వి. శాంతామణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది.
ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం. భారతి, డిప్యూటీ ఎంపీడీవో ఎం.వి. రెడ్డి, పంచాయతీ సిబ్బంది, స్వర్ణ గ్రామ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటన: హెలిప్యాడ్ స్థల పరిశీలన

**తూర్పుగోదావరి/ సీతానగరం/ జూన్20/జనసముద్రం న్యూస్ :**
సోమవారం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటన నేపథ్యంలో మునికూడలి ఘాట్ సందర్శన సందర్భంగా వెదుళ్ళపల్లి జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల (ప్లస్) ఆవరణలో హెలిప్యాడ్ ఏర్పాటుకు స్థలాన్ని శనివారం స్థానిక ఎస్సై శ్రీనివాస్ నాయక్ పరిశీలించారు.
ఈ పర్యటనలో భాగంగా డిప్యూటీ సీఎం పుష్కరాలకు సంబంధించిన పలు అభివృద్ధి పనులకు, శంకుస్థాపనలు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.




# అంగన్వాడీ కేంద్రం ఆకస్మిక తనిఖీ



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, జూన్ 20;**
మాచర్ల పట్టణంలోని పిడబ్ల్యూడి కాలనీ,5వ వార్డు నందున్న అంగన్వాడీ కేంద్రాన్ని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేసి,చిన్నారులకు అందుతున్న విద్య, పౌష్టికాహారం, హాజరు శాతం వంటి వాటిని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేనే స్వయంగా చిన్నారులకు భోజనం వడ్డించటం విశేషం. ఈ తనిఖీ కార్యక్రమంలో జూలకంటి బ్రహ్మానందరెడ్డి తోపాటు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పోరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, టిడిపి సీనియర్ నాయకులు యెనుముల కేశవరెడ్డి పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తండోపతండాలుగా శ్రీ వేంకటేశ్వరుని దర్శించుకున్న భక్తులు.



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం.**
**ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. జూన్.20.**
మండలంలోని డోకిపర్రు భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారిఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు శనివారందర్శించుకునేందుకుభక్తులుతండోపతండాలుగా బారులు తీరారు. భక్తులు తమ తమ మొక్కుబడులను భక్తి ప్రపత్తులతో తీర్చుకున్నారు. దూరప్రాంతాల నుండి వచ్చినభక్తులకు భారీ అన్నసమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులు కె.బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతుల చేతుల మీదుగా ప్రారంభించారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో జరిగిందని నిర్వాహకులు తెలిపారు. వేలాది మంది భక్తులు అన్న ప్రసాదాల్ని స్వీకరించారన్నారు.
తొలుత స్వామివారికి విశేషాభిషేకాలతో పాటు ప్రత్యేక పూజల్ని వేద పండితులు చేపట్టారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు.

# విజయోత్సవ సభ ను దిగ్విజయం చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు :




## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, జూన్ 20;**
కూటమి ప్రభుత్వ రెండేళ్ల విజయవంతమైన పాలనకు కృతజ్ఞతగా శుక్రవారం మాచర్ల పట్టణంలో నిర్వహించిన ర్యాలీ మరియు భారీ బహిరంగ సభను దిగ్విజయం చేసిన ప్రజలకు, టిడిపి, జనసేన, బిజేపి శ్రేణులకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# రేపటి నుంచి..

## ద్వారకాతిరుమలలో ఘనంగా శ్రీ కుంకుళ్ళమ్మ వారి 23వ వార్షికోత్సవాలు.




**జనసముద్రం న్యూస్ . జూన్.20.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఉపాలయమైన శ్రీ కుంకుళ్ళమ్మ వారి 23వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు మరియు అర్చకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అమ్మవారి ప్రతిష్టా దినోత్సవం సందర్భంగా ఏటా నిర్వహించే మూల మంత్ర పురస్చరణలు, ప్రత్యేక హోమ కార్యక్రమాలు ఈ ఏడాది జూన్ 22 నుండి 24 వరకు భక్తిశ్రద్ధలతో జరగనున్నాయి.జూన్ 22 సోమవారం సాయంత్రం 4 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవాచనం, రిత్వికరణ, అజస్రాఆరాధన, మృచ్ఛగ్రహణం, అంకురార్పణతో వేడుకలు ప్రారంభమవుతాయి.జూన్ 23 మంగళవారం ఉదయం 9 గంటలకు గణపతి పూజ, సర్వతోభద్ర మండల యంత్ర ఉద్దారణ, విహిత దేవత మండపారాధనలు, మహా శాంతి అభిమంత్రణ కార్యక్రమాలు జరుగుతాయి. అదే రోజు సాయంత్రం 4 గంటలకు విహిత దేవత మంత్ర హోమములు నిర్వహిస్తారు.జూన్ 24 బుధవారం ఉదయం 7 గంటలకు అమ్మవారికి విశేష ద్రవ్య సహిత పంచామృతాభిషేకాలు, మూలవర్లకు శ్రీ చక్రార్చనలు చేపడతారు. అనంతరం శాస్త్రోక్తంగా హోమాలను నిర్వహించి, పూర్ణాహుతితో ఈ 23వ వార్షికోత్సవ వేడుకలు పరిసమాప్తం కానున్నాయి.
శాస్త్రోక్తంగా జరగనున్న ఈ మహా క్రతువులలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ ఈవో వి.త్రినాథరావు కోరారు.

# సర్ కార్యక్రమం పై సమీక్ష సమావేశంలో పాల్గొన్న.. "తల్లెం భరత్ కుమార్ రెడ్డి"..

## బి ఎల్ ఏ, బి ఎల్ ఓ లకు వీఆర్వో ద్వారా స్పష్టమైన ఆదేశాలు దిశా నిర్దేశం చేసి ఓటర్లకు ఎటువంటి ఇబ్బంది జరగకుండా చూడాలి

**తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్**
**జూన్ 20 జనసముద్రం న్యూస్**
తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని రైల్వే కోడూరు పట్టణ పరిధిలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం నందు సర్ కార్యక్రమంపై వి ఆర్ వో ఆధ్వర్యంలో అన్ని పార్టీల నాయకులతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వైసిపి పార్టీ తరఫున రాయలసీమ జోన్ బూత్ కమిటీ అధ్యక్షులుతల్లెం భరత్ కుమార్ రెడ్డి,వైసీపీ పట్టణ కన్వీనర్ సి హెచ్ రమేష్ బాబు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తల్లం భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైల్వే కోడూరు నియోజకవర్గం లో రెండు లక్షల 3000 ఓట్లు ఉన్నాయని, 252 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ప్రవాసుల ఓట్లు 18500 ఉన్నాయని తెలియజేస్తూ, ఇతర జిల్లాలు, ఇతర ప్రాంతాలు, ఇతర రాష్ట్రాల నుంచి జీవనోపాధి కొరకు ఇక్కడ ఎక్కువ అరటి బొప్పాయి సాగు నిమిత్తం ఇక్కడ జీవన ఉపాధి కోసం వచ్చినటువంటి స్థిర నివాసం ఉన్నటువంటి ఇతర ప్రాంతాలవారు చాలామంది




ఉన్నారని వారి మ్యాపింగ్ వల ప్రాంతంలో ఉండడం వల్ల చాలా ఇబ్బందికి గురవుతున్న పరిస్థితి ఏర్పడిందని వారి ఇష్టం మేరకు స్థిర నివాసం ఉన్నచోట ఉండేవిధంగా చర్యలు చేపట్టాలని, అంతేకాకుండా మంగంపేట ప్రాంతంలో ఇతర జిల్లాల నుంచి వచ్చిన వారు గత 24 సంవత్సరాలుగా ఇక్కడ నివాసం ఉండే వారికి ఓటు హక్కు ఉంది.వాళ్ళ అందరికీ 2002 సం. లో మ్యాపింగ్ చేయలేదు.మ్యాపింగ్ చేసి ఓటు హక్కు ఇక్కడ కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. పోలింగ్ కేంద్రాలను జిల్లా విభజనలో భాగంగా మార్చే ప్రక్రియలో వి ఆర్ ఓ ద్వారా పార్టీల నాయకులకు ఖచ్చితమైన సమాచారం ఇవ్వాలని తెలియజేస్తూ, ఏమనేషన్ పత్రాలు ప్రతి ఒక్క ఓటరుకు చేరే విధంగా కృషి చేయాలని, అంతేకాకుండా ఇతర ఊర్లలో పెళ్లి చేసుకుని రైల్వేకోడూరు నియోజకవర్గంలో నివాసం ఉంటున్న కొత్తవారికి సంబంధించిన పత్రాలను మీ ద్వారానే సరఫరా చేయాలని కోరారు. అంతే కాకుండా ప్రవాసాంధ్ర వాసులకు ఓటు హక్కు కోసం ఫారం 6గా పత్రాలను బిఎల్ఎ, బిఎల్ఓ ల ద్వారా పంపిణీ చేయాలని కోరారు.సర్ కార్యక్రమంలో భాగంగా బిఎల్ఎ, బిఎల్ఓ లకుఈ ఆర్వో ద్వారా స్పష్టమైన ఆదేశాలు దిశా నిర్దేశం చేసి ఓటరుకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన కు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి మారే సుకుమార్, వార్డు మెంబర్ శంకరయ్య, శ్రీను మరియు ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వరికపూడిశెల నిర్మాణంతో సామాజిక న్యాయం..!

## రైతులను దగా చేసిన దగుల్బాజీ జగన్..! ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**జనసముద్రంన్యూస్, దుర్గి, జూన్ 20 ;**
దశాబ్దాల కల వరికపూడిశెల ఎత్తిపోతల ప్రాజెక్ట్ నిర్మాణంతో సామాజిక న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యేజూలకంటిబ్రహ్మానందరెడ్డిపునరుద్ఘాటించారు . కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు పిఎం కిసాన్- అన్నదాత సుఖీభవ రెండో ఏడాది నిధులు విడుదల కార్యక్రమం శనివారం పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలం కేంద్రంలోని శ్రీ సత్య సాయి కళ్యాణ మండపంలో వ్యవసాయశాఖ అధికారులు నియోజకవర్గ స్థాయిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే జూలకంటి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 38 వేల 923 రైతులకు రూ. 7 వేలు చొప్పున రూ.25 కోట్ల,79 లక్షల,3 వేలు విలువ చేసే నగదు చెక్కును రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. వైసిపి ఐదేళ్ల పాలనల్లో దాదాపు 33 రకాల రైతు సంక్షేమ పథకాలను నిలిపివేసిన దుర్మార్గుడు జగన్ అని ధ్వజమెత్తారు. వెలుగొండ, హంద్రినీవ ప్రాజెక్టులను అసంపూర్ణంగా పూర్తి చేసి, భూటకపు ప్రారంభోత్సవాలతో రైతులను వంచించాడని విమర్శించారు. ల్యాండ్ టైటిలింగ్



యాక్ట్ తో రైతుల భూములు కాజేయాలని చూసేందుకు ప్రయత్నించిన దోపిడీదారుడు జగన్ కు రైతు సంక్షేమం గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. ధరల స్థిరీకరణ అని మోసం చేసి, ప్రకృతి విపత్తు నగదు కూడా కాజేసిన నీచ సంస్కృతి వైసీపీదనే ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కృషితో వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మాణం కచ్చితంగా జరుగుతుందని, వచ్చే ఏడాదిలో శంకుస్థాపనలకు శ్రీకారం చుడుతామని వివరించారు. వైసిపి ఐదేళ్ల పాలనలో ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్వహణ అటకెక్కించారని, కూటమి ప్రభుత్వంవచ్చినఅనతికాలంలోగుండ్లకమ్మవాగు,బుగ్గ వాగు ప్రాజెక్టులకు నూతన గేట్లు ఏర్పాటుచేసి సాగునీటిని సంరక్షించామని చెప్పారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని.., రానున్న రోజుల్లో చంద్రబాబు మేధోసంపత్తితో వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడి జగదీశ్వర్ రెడ్డి, ఎంపీపీ యేచూరి శంకర్,ఏవోలు లక్ష్మారెడ్డి,పాపకుమారి, బాలజీ, అమీర్ రెడ్డి, దుర్గి మార్కెట్ యార్డ్ చైర్మన్ లింగ బ్రహ్మయ్య,మాచర్ల మార్కెట్ యాడ్ ఛైర్మన్ రాజబోయిన మధు, వైస్ చైర్మన్ గుండాల శ్రీనివాస్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు జానకిరామయ్య, పట్టణ అధ్యక్షులు వేణుగోపాలరావు, జనసేన నాయకులు పులి హరి, సొసైటీ అధ్యక్షులు కటికల రామారావు, సింగు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మదన్మోహన్ ఆధ్వర్యంలో విజయోత్సవ సభకు 1000 బైకుల్లో భారీగా ర్యాలీగా తరలివెళ్లిన టిడిపి కార్యకర్తలు

## ప్రత్యేక ఆకర్షణగా డీజే, కోలాటం

**లక్కిరెడ్డిపల్లి. జనసముద్రం న్యూస్ జూన్ 20**
కూటమి ప్రభుత్వం రెండేళ్ల పరిపాలనలో సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి పాలన నడిచిందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వారి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం లక్కిరెడ్డిపల్లి నుండి తెలుగుదేశం మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ 1000 బైకుల్లో కార్యకర్తలు నాయకులు, అభిమానులు, రాయచోటికి ర్యాలీగా వెళ్లారు . ఈ సందర్భంగా మదనమోహన్ మాట్లాడుతూ రాష్ట్రం రెండేళ్ల పరిపాలన ఎంతో అభివృద్ధి బాటలో నడిచిందని రాయచోటి నియోజకవర్గం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చొరవ తీసుకొని అనేక సమస్యలు పరిష్కరించారాని ఆయన గుర్తు చేశారు. సంక్షేమం, అభివృద్ధి రెండింటిని సమంగా కూటమి ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తుందని తెలిపారు సిసి రోడ్లు తారు రోడ్లు వేయించామని పేర్కొన్నారు ఈ



కార్యక్రమంలో టిడిపి మండల క్లస్టర్ ఇన్చార్జి శంకరపు జయరాం, నియోజకవర్గ మైనార్టీ జనరల్ సెక్రెటరీ షేక్ ఆరిఫ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ఎండి షఫీనాయక్, గంగమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ సోడి వెంకటేశ్వర్లు, సుధీర్ కుమార్, సిద్ధక వెంకట్రామిరెడ్డి,సీనియర్ టిడిపి నాయకుడు పాపయ్య,మద్దిరేవుల సింగల్ విండో అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి, కావలి ఆంజనేయులు కట్టమీద ఆంజనేయులు, జానకిడు బాలు గంటా వెంకటకృష్ణ,



యనమల విశ్వనాథ్, చింతకుంటపల్లి బాబు, లక్కిరెడ్డిపల్లి ఓబులేసు, మల్లీ నాయుడు, వీరభద్ర నాయుడు,మల్లీ, వివేకానంద రెడ్డి, సంజీవ రాజు, టిడిపి కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు .



# ప్లాస్టిక్ వినియోగంతో ఆరోగ్య సమస్యలు...

## జిల్లా కలెక్టర్ డీకే బాలాజి






**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. జూన్.20.**

ప్లాస్టిక్ వినియోగంతో ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అన్నారు. మండలంలోని డోకిపర్రు గ్రామంలో స్వర్ణాంధ్రస్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో కలెక్టర్ బాలాజి పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని కాపాడుకోవచ్చుని, అందుకు ప్రతి ఒక్కరూ కషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులు, పారిశుధ్య సిబ్బంది, అధికారులతో కలిసి గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించి ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. "ప్లాస్టిక్ వాడకు ప్రాణాలు తీయకు", "ప్లాస్టిక్ బాటిల్ కంటే స్టీల్ బాటిల్ మేలు", "ప్లాస్టిక్ బ్యాగ్ వద్దు క్లాత్ బ్యాగ్ ముద్దు"వంటినినాదాలతోప్రజలను చైతన్యపరిచారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించి పర్యావరణ హిత ప్రత్యామ్నాయాలను ఉపయోగించాలని సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్లాస్టిక్ వినియోగం మానవ ఆరోగ్యానికి, పర్యావరణానికి తీవ్రమైన హాని కలిగిస్తోందని అన్నారు. ప్రస్తుతం ప్రజలు వేడి టీ, కాఫీ వంటి పానీయాలను ప్లాస్టిక్ కవర్లు కప్పుల్లో తీసుకోవడం వల్ల అందులోని రసాయనాలు ఆహారంలో కలిసిపోయి ఆరోగ్య సమస్యలకు దారితీస్తున్నాయని తెలిపారు. గతంలో అరుదుగా కనిపించే క్యాన్సర్ వంటి వ్యాధులు నేడు అనేక మందిని వేధిస్తున్నాయని, జీవనశైలి మార్పులు, ప్లాస్టిక్ వినియోగం పెరగడం కూడా ఇందుకు ఒక కారణమని పేర్కొన్నారు.

తన వ్యక్తిగత అనుభవాలను గ్రామస్తులతో పంచుకున్న కలెక్టర్, కష్ణా జిల్లా కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన ప్రారంభ రోజుల్లో తన వాహనంలో ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లు వినియోగించేవారని చెప్పారు. అయితే వాటి వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందని గుర్తించి వెంటనే స్టీల్ బాటిళ్ల వినియోగాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. ప్రస్తుతం తాను ఎక్కడికి వెళ్లినా సాధ్యమైనంత వరకు ప్లాస్టిక్కు బదులుగా పర్యావరణ హిత వస్తువులనే ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో చిన్న చిన్న మార్పులు చేసుకుంటే పెద్ద మార్పు సాధ్యమవుతుందని కలెక్టర్ అన్నారు. షాపింగ్కు వెళ్లేటప్పుడు క్లాత్ బ్యాగులు, కూరగాయలు, పండ్లు కొనుగోలు చేసే సమయంలో బుట్టలు, హోటళ్ల నుంచి ఆహారం తీసుకువచ్చే సమయంలో స్టీల్ లేదా ఇతర పునర్వినియోగ పాత్రలు తీసుకెళ్లడం వంటిఅలవాట్లుపెంపొందించుకోవాలనిసూచించారు . టీ, కాఫీల కోసం ప్లాస్టిక్ కప్పులకు బదులుగా ఫ్లాస్కులు, స్టీల్ పాత్రలను వినియోగించాలని కోరారు. గ్రామ ప్రజలందరూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ఒక ప్రతిజ్ఞగా తీసుకుని, తమ గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు కషి చేయాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ రహిత గ్రామాల నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. పారిశుధ్య కార్మికులను ఈ సందర్భంగా సన్మానించి నిత్యవసరాలను అందించారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారిణి ఎం ధనలక్ష్మి, ఎంపీడీవో ఎండి ఇమ్రాన్, డిప్యూటీ ఎంపీడీవో జివిఎస్ అంజనాదేవి, మండల పరిషత్ జూనియర్ అసిస్టెంట్ పోలుకొండ బలరామ్,గ్రామకార్యదర్శులుఏజేఎల్నరసింహారావు, డి.ఫణిదీప్, జగదీష్, వెంకటేశ్వరరావు, భాగ్యరాజు, సచివాలయ ఉద్యోగులు, పారిశుధ్య సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణాభివద్ధిలో యువ ఇంజినీర్ల పాత్ర కీలకం.

## కేంద్ర గ్రామీణాభివద్ధి శాఖ మంత్రి పెమ్మసాని.









**జనసముద్రం న్యూస్ ,జూన్.20. గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం.**

గ్రామీణాభివద్ధిలో యువ ఇంజినీర్ల పాత్ర ఎంతో కీలకమని కేంద్ర గ్రామీణాభివద్ధి శాఖ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో 25వ స్నాతకోత్సవ వేడుకలకు శనివారం ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. నూతనంగా పట్టభద్రులై పట్టాలను అందుకున్న విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ కళాశాల విద్య ను పూర్తిచేసి,బాహ్యప్రపంచంలోకిఅడుగుపెడుతున్నారని చెప్పారు.

విద్యార్థుల శక్తి యుక్తులను, సామర్థ్యాలను, సమాజానికి ఇచ్చిన వాగ్దానాన్ని గుర్తించుకొని, వాటిని ఆచరించి చూపే క్రమశిక్షణ కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు సంపాదించిన డిగ్రీని కేవలం విద్యార్హతగా కాకుండా సమాజాభివద్ధికి దోహదపడే సాధనగా మలచుకోవాలన్నారు. యువతలో ఉన్న ప్రతిభ దేశ ప్రగతికి మూల స్తంభమన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో పాటు సజనాత్మకత,నాయకత్వ లక్షణాలు,నైతిక విలువలను పెంపొందించుకోవడం ద్వారా ప్రపంచ స్థాయి అవకాశాలనుఅందిపుచ్చుకోవచ్చునని సూచించారు. కత్రిమ మేధస్సు, డిజిటల్ సాంకేతికతల్లో వేగంగా అభివద్ధి చెందుతున్న క్రమంలో విద్యార్థులు నిరంతరం కొత్త నైపుణ్యాలను అలవరచుకుంటూ కాలానికి అనుగుణంగా తమను తాము తీర్చిదిద్దుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, అధ్యాపకుల

ఆశయాలను సాకారం చేస్తూ సమాజనికి ఉపయోగపడే బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. దేశాభివద్ధిలో యువత పాత్ర అత్యంత కీలకమన్నారు.

కషి, క్రమశిక్షణ అంకితభావంతో ముందుకు సాగితే ఉన్నతశిఖరాలనుఅధిరోహించడంసాధ్యమవుతుంద ని పేర్కొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని గ్రామీణాభివద్ధితో అనుసంధానం చేస్తూ దేశ ప్రగతిలో యువ ఇంజనీర్లు కీలక పాత్ర పోషించాలని అన్నారు. నేటి యువతలో ఉన్న ప్రతిభ దేశ భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తుందన్నారు. సాంకేతిక విద్యతో పాటు సామాజిక బాధ్యతను పెంపొందించుకొని గ్రామీణ ప్రాంతాల అభివద్ధికి ఉపయోగపడే వినూత్న ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని సూచించారు. వ్యవసాయం, పారిశుద్ధ్యం, తాగునీరు, డిజిటల్ సేవలు, పునరుత్పాదక ఇంధన రంగాల్లో యువ ఇంజనీర్ల సేవలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులు ఉద్యోగాలకే పరిమితం కాకుండా ఉపాధి కల్పించే వ్యవస్థాపకులుగా ఎదిగి మరెందరికో ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆకాంక్షించారు. ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక రంగంలో భారతీయ యువత ప్రతిభను చాటుకుంటున్న నేపథ్యంలో నిరంతర అభ్యాసం, కషి, క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు, అధ్యాపకుల ఆశయాలను నెరవేర్చడంతో పాటు సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని సూచించారు. సాంకేతిక, సామాజిక మార్పుకు రూప శిల్పులైన ఇంజనీర్ల పట్ల మానవ సమాజం గొప్ప గౌరవాన్ని కలిగి ఉందన్నారు. శాస్త్రవేత్తలు ఇప్పటికే ఉన్న విషయాన్ని పరిశోధిస్తారే కానీ, ఇంజనీర్లు ఎన్నడూ లేని ఒక కొత్త విషయాన్ని సష్టించి, ఆవిష్కరిస్తారన్నారు. భారతదేశం వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థ నుండి సేవాధారిత ఆర్థిక వ్యవస్థకు మారడం 20వ శతాబ్దం చివరిలో అత్యంత ముఖ్యమైన ఆర్థిక పరివర్తనలో ఒకటని డాక్టర్ పెమ్మసాని అన్నారు. శ్రామిక శక్తికి పెరుగుతున్న గిరాకీతో, దేశవ్యాప్తంగా నాణ్యత, నైపుణ్యాలతో కూడిన విద్యను అందించే కళాశాలల కొరత ఉందన్నారు. విద్యార్థులు ఆచరణాత్మక శిక్షణలో పాల్గొనకుండా ఇంజనీరింగ్ డిగ్రీ పట్టాలను పొందడం వలన విద్యా జ్ఞానానికి మరియు వాస్తవ ప్రపంచ అనువర్తనానికి మధ్య ప్రమాదకరమైన అంతరాన్ని సష్టిస్తారని హితవు పలికారు. వేగంగా మారుతున్న ప్రపంచాన్ని దష్టిలో ఉంచుకొని, ఇంజనీరింగ్ కళాశాలలు ఇకపై ఉద్యోగాలకు శిక్షణా కేంద్రాలుగా మాత్రమే ఉండకూడదన్నారు. ఆవిష్కర్తలు, పరిశోధకులు, వ్యవస్థాపకులను తయారు చేసే సంస్థలుగా రూపుదిద్దుకోవాలని చంద్రశేఖర్ సూచన చేశారు. జీవితంలో అభివద్ధి చెందుతున్నప్పుడు సమాజాన్ని కూడా మీతో పాటు తీసుకువెళ్లండన్నారు. విజయానికి కొలమానం మీరు ఎంత ఎత్తుకు చేరుకుంటారనేది కాదన్నారు. మీరుఆ మార్గంలో ఎంతమందిని ఉన్నతీకరిస్తారనేదే ముఖ్యమని తెలియజేశారు. గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాల విద్య ప్రతిభావంతులకు,

జ్ఞాన సముపార్జనకు, శ్రేష్ఠతకు నిలయమన్నారు. సమాన అవకాశాలు, సామాజిక చలనశీలతను నిర్ధారించడానికి నాణ్యమైన విద్య శాశ్వత సాధనాల్లో ఒకటి అని అన్నారు. అది అందించడంలో శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ ముందున్నదని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఇటువంటి సంస్థలు గ్రామీణ పట్టణ అంతరాన్ని తగ్గించి, విభిన్న నేపథ్యాలు, తక్కువ ప్రాతినిధ్యం ఉన్న వర్గాల విద్యార్థులు, నాణ్యమైన విద్య పొందేందుకు దోహద పడతాయన్నారు. సంస్థ యొక్క పూర్వ విద్యార్థులు వివిధ ప్రముఖ బహుళ జాతి కంపెనీలలో ఉన్నత స్థాయిలలో కొలువుదీరడం, పరిశ్రమలు స్థాపించి మరెందరికో జీవనోపాధి కల్పించడం అభినందనీయమని పెమ్మసాని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, విద్యా సంస్థ చైర్మన్ డాక్టర్ వల్లూరుపల్లి నాగేశ్వరరావు,కార్యదర్శివల్లూరుపల్లిసత్యనారాయణ, సహ కార్యదర్శి వల్లూరుపల్లి రామకష్ణ, కళాశాల సభ్యులు వల్లూరుపల్లి వెంకట కిరణ్, ముసునూరి శ్రీరామ్ , డైరెక్టర్ డాక్టర్ పి సిద్ధయ్య, ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్, యాజమాన్య సలహాదారు డాక్టర్ పి.రవీంద్రబాబు, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి.కోదండ రామారావు, డాక్టర్ ఎం.ఆర్.సి.హెచ్.శాస్త్రి, పి జి సి ఆర్ డి డైరెక్టర్ డాక్టర్ జి.వి.ఎస్.ఎన్.ఆర్.వి.ప్రసాద్, అకడమిక్ అడ్వాన్స్ మెంట్ స్ట్రెంగ్తెనింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎం.కామరాజు, కంట్రోల్ ఆఫ్ ఎగ్జాంనేషన్ డాక్టర్ కె శ్యామ్సుందర్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మెయిల్ క్రిష్ణారెడ్డిచే మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ





**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. జూన్.20.**

మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (మెయిల్) సంస్థ అధినేత పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులచే శిక్షణ పొందిన మహిళలకు ఏపీఎంఏఎస్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ల పంపిణీని శనివారం చేపట్టారు.

పీ4(పబ్లిక్ప్రైవేట్పీపుల్పార్టనర్షిప్) ప్రాజెక్టులో భాగంగా క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆర్థిక సాయం అందించి ఆ బంగారు కుటుంబాలకు మేలు చేకూరుస్తున్నారు. శేరీ కల్వపూడి గ్రామానికి చెందిన లబ్ధిదారురాలు లంకపల్లి శిరీషకు జిగ్ జాగ్ మిషన్ యూనిట్, కూచికాయలపూడికి చెందిన లబ్ధిదారురాలు పాగోలు వనజకు కుట్టు మిషన్ను అందించారు.

ఈ కార్యక్రమంలో మెయిల్ సంస్థ పీ4 ప్రాజెక్ట్ మేనేజర్ బి.చింతయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్ పి.రఘురామ్, బంగారు మిత్ర దివ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా బంగారు కుటుంబ సభ్యులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ఈ సహాయం తమ జీవనోపాధి మెరుగుదలకు ఎంతో దోహదపడుతుందని తెలిపారు.

# మళ్లీ వస్తా.. మార్పు కనిపించాలి..!





**- అంగన్వాడి కేంద్రమా..? అంగడా..??**
**- ఆకస్మిక తనిఖీలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆగ్రహం..!**

**జనసముద్రంన్యూస్, మాచర్ల, జూన్ 20;**

మళ్లీ వస్తాను.. మళ్లీ మార్పు కనిపించాలని అంగన్వాడి సిబ్బందికి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచించారు. శనివారం పిడబ్ల్యూడి కాలనీ, 5వ వార్డు నందున్న అంగన్వాడి కేంద్రాన్ని ఎమ్మెల్యే జూలకంటి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందించే పౌష్టికాహారం సరుకులను, స్టాక్ రికార్డు బుక్,విద్యార్థుల హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. కేంద్రంలో చిన్నారులకు అందుతున్న విద్య, పోషక ఆహారంపై ఆరా తీసి, కబుర్లు చెప్పి ముచ్చటించారు. పలకల పై అక్షరాలను దిద్దించి, వారితో అప్పజెప్పించుకున్నారు.

**అంగన్వాడి కేంద్రమా..? అంగడా??**

అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇది అంగన్వాడి కేంద్రమా..? అంగడా..?? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్వాడీ కేంద్రం వెలుపల కనీసం బోర్డు లేకుండా ఈ కేంద్రాన్ని ఎలా నడుపుతున్నారని సిబ్బందిని ప్రశ్నించారు. కేంద్రం లోపల చిన్నారులకు అందించే పోషకాహార మెనూ బోర్డు లేకపోవడాన్ని గమనించి, బోర్డు ఎందుకు పెట్టలేదు అని అడిగారు. అలానే హాజరు రిజిస్టర్ లో ఉన్న సంఖ్యకు.., కేంద్రంలో ఉన్న చిన్నారుల సంఖ్యకు సరిపడకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్వాడీ కేంద్రంలో వంట వండకుండా ఇంటి నుంచి వండుకుని తీసుకురావడాన్ని గమనించిన ఎమ్మెల్యే.., కేంద్రంలో వంట చేయకుండా ఇలా ఎందుకు చేస్తున్నారని ఆరా తీశారు. తనిఖీ మొత్తం మీద అంగన్వాడి సిబ్బంది ఇచ్చిన సమాధానాలకు ఎమ్మెల్యే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసి, కేంద్రంలో ఉండాల్సినవన్నీ నిబంధనలకు అనుగుణంగా ఉండాలని సూచించారు.

# ఆధార్ కేంద్రంలో ఇబ్బందులు పెడుతున్నారు.

## ఇబ్బందులకు గురవుతున్న వినియోగదారు

**మొగల్తూరు జూన్ 20 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**

మొగల్తూరు పంచాయతీ పరిధి బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో గల ఆధార్ కేంద్రంలో ఆధార్ నమోదు చేసే సిబ్బంది ఆధార్ అప్డేట్ కోసం వచ్చినవారిపై విరుచుకుపడుతూ ఇబ్బందులు పెడుతున్నాడని బీసీ ప్రజా సంక్షేమ సంఘ నరసాపురం నియోజకవర్గ అధ్యక్షుడు మల్లాడి వెంకటేశ్వర్లు ఆరోపించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాను ఆధార్ నమోదు కోసం గర్భవతి అయిన తన కుమార్తెను బిఎస్ఎన్ఎల్ కార్యాలయానికి గురువారం తీసుకువెళ్ళానన్నారు.

కేవలం ఆధార్ అప్డేట్ చేయాలని అక్కడ అధికారిని కోరగా అప్డేట్ చేయడానికి కాలయాపన చేస్తూ ఇబ్బందులు పెడుతున్నాడన్నారు.

తన కుమార్తె గర్భవతి కావడంతో ప్రాధాన్యత ఇచ్చి ఆధార్ అప్డేట్ పూర్తి చేయాలని ఎంత కోరినా ఇక్కడికి వచ్చేవారంతా అలాంటి వారే. నీవు ఉంటే ఉండూ లేకుంటే లేదు అంటూ దురుసుగా మాట్లాడి ఆధార్ కార్డును మొహంపై గిరటకొట్టి ఎక్కడ చెప్పుకుంటావో చెప్పుకో అంటూ నాతో పాటు వచ్చిన వారిపై అసహ్యాయించుకుంటూ ప్రవర్తిస్తున్నందున బిఎస్ఎన్ఎల్ ఉన్నతాధికారులు స్పందించి మొగల్తూరు ఆధార్ సిబ్బందిపై తగు చర్యలు తీసుకోవాలని వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.

# పేద విద్యార్థులకు నోట్బుక్స్ పంపిణీ



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం. ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. జూన్.20.**

మండలంలోని వడ్లమన్నాడు హైస్కూల్లో వి క్యూబ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. శనివారం ఈ కార్యక్రమాన్ని ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ చేతుల మీదుగా నిర్వహించారు. '20262027 విద్యా సంవత్సరం పురస్కరించుకుని పాఠశాలలో ఉన్న విద్యార్థినీ విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేశారు. మండలంలోని రెడ్డిపాలెం, వడ్లమన్నాడు, వేమవరం తెలుగు మీడియం, వేమవరం ఉర్దూ మీడియం,నాగవరం, కౌతవరం, కౌతవరం హరిజనవాడ, శేరీ కల్వపూడి, పసుభొట్లపాలెం విద్యార్థులందరికీ ఈ నోట్ బుక్స్ను ఈ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వి క్యూబ్ ఫౌండేషన్ అధినేతలు పామర్తి వీర రాఘవులు, మోదుగుముడిఅంకాలరావు, ఎంఈఓలు జి సుగుణరావు, జి గోపాలరావు, హెచ్ఎం కేవీ ప్రసాద్, అంగలూరు




పాఠశాల హెచ్ఎం జగన్మోహన్రావు, పామర్తి సత్తిబాబు, గరికిపాటి రాంబాబు, పెన్నేరు ప్రభాకర్, పెన్నేరు రమేష్, మండా దిలీప్, గుడిసె రమేష్, తోట రమేష్, తోట చిన్నారి, బెల్లంకొండ రాము, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పర్యావరణ హితంగా ద్వారకా తిరుమల క్షేత్రం

## అభినందించిన ఏపీపీసీబీ చైర్మన్ డా. పి. కృష్ణయ్య.

**జన సముద్రం న్యూస్ ,జూన్ 20**
**ఏలూరు జిల్లా ,ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి క్షేత్రం ఆధ్యాత్మికతతో పాటు పర్యావరణ పరిరక్షణలోనూ కొత్త ఒరవడిని సృష్టిస్తోంది. శనివారం ఆలయాన్ని సందర్శించిన ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఏ పి పి సి బి చైర్మన్ డా. పి. కృష్ణయ్య, దేవస్థానం చేపట్టిన పర్యావరణహితకార్యక్రమాలనుచూసిముగ్ధులయ్యారు . ఆలయ యాజమాన్యం అనుసరిస్తున్న వ్యర్థ నిర్వహణ పద్ధతులు ఎంతో స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు.

ఈ సందర్భంగా ఆయన క్షేత్రంలోని పలు విభాగాలను పరిశీలించారు.దేవస్థానంలో 1టన్ను పర్ డే సామర్థ్యంతో నడుస్తున్న గోబర్ధన్ ప్లాంట్ ద్వారా వ్యర్థాల నుంచి ఇంధనాన్ని తయారు చేస్తున్న తీరును ఆయన పరిశీలించారు.కేశఖండనశాల నుండి వెలువడే నీటిని వృథా చేయకుండా, శుద్ధి చేసిన అనంతరం కొమ్ముగూడెం దేవస్థానం తోటల్లోని మొక్కలకు వినియోగిస్తున్న విధానం అభినందనీయమని పేర్కొన్నారు.



ఏ పి పి సి బి చైర్మన్ కి చిత్రపటాన్ని అందిస్తున్న డీఈవో భద్రాజి.



క్షేత్రంలో పలువిభాగాలను పరిశీలిస్తున్న ఏపిపిసిబి చైర్మన్ పి కృష్ణయ్య.

అన్నదానంలో మిగిలిన కూరగాయలు, ఆకుల వ్యర్థాలను 500 కిలోల సామర్థ్యం గల 'స్మార్ట్ కంపోస్టింగ్ మెషీన్' ద్వారా సేంద్రియ ఎరువుగా మార్చడంపై ఆయన ప్రత్యేక సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ పర్యటనలో డా. పి. కృష్ణయ్య మాట్లాడుతూ... ద్వారకా తిరుమల క్షేత్రం ఒక గొప్ప ఆధ్యాత్మిక కేంద్రంగా ఎదుగుతూనే, స్వచ్ఛమైన వాతావరణాన్ని కాపాడుకోవడం అభినందనీయం. ఆలయ యాజమాన్యం తీసుకుంటున్న జాగ్రత్తలు, పర్యావరణ నిర్వహణ, వ్యర్థాల పునర్వినియోగం వంటి చర్యలు ఇతర దేవాలయాలకు రోల్ మోడల్‌గా నిలుస్తాయి అని ప్రశంసించారు. శుభ్రతతో పాటు భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు అద్భుతంగా ఉన్నాయని, ఇదే స్ఫూర్తితో పర్యావరణ హిత కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆయన దేవస్థాన యాజమాన్యానికి సూచించారు.

ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో వేంద్ర . త్రినాథరావు, డీఈవో యర్రంశెట్టి భద్రాజి, ఈ ఈ డివి. భాస్కర్ రావు, డి ఈ టి. సూర్యనారాయణ, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నామమాత్రపు చర్యలతో ఉపయోగం లేదు

## సమస్యకు శాశ్వత పరిష్కారం కావాలి



**మొగల్తూరు జూన్ 20 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

మొగల్తూరు మండల కేంద్రంలో పేటపాలెం వద్ద రహదారి కి ఇరువైపులా ఆక్రమణలు ఎక్కువ అవ్వడంతో వర్షం పడిన ప్రతిసారీ రహదారులు చెరువులను తలపిస్తున్నాయి. అధికారులు అప్పుడప్పుడు మట్టి వేయడం, గుంతలు పూడ్చడం వంటి నామమాత్రపు చర్యలు చేపడుతున్నప్పటికీ సమస్య మాత్రం అలాగే కొనసాగుతోంది. తాజాగా కురిసిన వర్షాలకు రహదారిపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నీటి నిల్వల కారణంగా రహదారి మరింత దెబ్బతింటుండటంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఏర్పడింది. పాదచారులు సైతం బురద, నీటిని దాటుకుంటూ వెళ్లాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజుల క్రితం కచ్చా ట్రైన్ ఫోటో చేసిన అది ఉపయోగకరంగా లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. తాత్కాలిక మరమ్మతులతో కాకుండా ఆక్రమణలు పూర్తిస్థాయిలో తొలగించి డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచి, రహదారిని శాశ్వతంగా అభివృద్ధి చేయాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు. సమస్యను వెంటనే పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# సాగునీరు, ఎరువులు, విత్తనాలు రైతులకు సకాలంలో

## అందేలా చూడాలని ఎమ్మెల్యే కన్నా కు శివారెడ్డి విజ్ఞప్తి

**జనసముద్రంన్యూస్, సత్తెనపల్లి, జూన్ 20 :**

వ్యవసాయ పనులు ప్రారంభం కాబోతున్న దృష్ట్యా సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గం లోని రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు, సాగునీరు అందేలా చూడాలని సత్తెనపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ కు అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి విజ్ఞప్తి చేశారు. రైతులు ఇబ్బందులు పడకుండా ఉండాలంటే ముందుగా వారికి సాగునీరు అందేలా చూడాలని, పంటలకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను, ఎరువులను కూడా అందేలా సహకరించాలని శివారెడ్డి కోరారు.



కన్నా లక్ష్మీనారాయణ,
సత్తెనపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే.



నవులూరి శివారెడ్డి,
అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి.

# నారా భువనేశ్వరి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆంజినేయులు



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,**
**వెల్దుర్తి మండలం, జూన్ 20;**

ఎన్టీఆర్ ట్రస్ట్ ఛైర్మన్, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి కి పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం క్లస్టర్ ఇంచార్జ్ రొండి ఆంజినేయులు (ఎంఏ, ఎల్ఎల్ బి) తన హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

**ఈ సందర్భంగా ఆంజినేయులు మాట్లాడుతూ..**

భువనమ్మ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని, ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఆమె పై ఉండాలని, తన హయాంలో ఎన్టీఆర్ ట్రస్ట్ ను మరింతగా ముందుకు తీసుకెళ్లాలని కోరుకుంటున్నాను అని అన్నారు.



రొండి ఆంజినేయులు (ఎంఏ, ఎల్ఎల్ బి),
వెల్దుర్తి మండల క్లస్టర్ ఇంఛార్జ్.









Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram